THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోల్కొండ పత్రిక

Estd 1926 101959 సంపాదకులు: ఎస్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. Regd. No. H 92

సంపుటి: 19 సంచిక: 75 హైదరాబాదు, మంగళవారం 22-3-1966 4 పేజీలు 7 పైసలు

బస్సునుండి బయటికి లాగి హత్య

విజయవాడవద్ద ఆక్కంపూడిలో సంఘటన

హైదరాబాదు, మార్చి 21

విజయవాడ సమీపాన ఆక్కంపూడివద్ద దాదాపు 50 మంది కలిసి బస్సునుఆపి అందుండి ఒకరిని బయటికిలాగి కత్తితో పొడిచి చంపిన సంఘటన సమాచారం నేడిక్కడికి అందింది- నిన్న జరిగిన ఈ ఘోరకృత్యం సందర్భంగా మరి ఇరువురికి ఈటెలవల్ల గాయాలు తగిలాయి- ఈ నెలలో రాజీనామా ఇచ్చిన ఒక పర్యంతువట్ల అవిశ్వాస తీర్మానానికి సంబంధించిన అంశం కారణముగా ఈ హత్య జరిగినట్లు తెలుస్తున్నది-

హన్మాన్ టేకిడి, గుల్జార్‌లో డాక్టర్ శ్రీ డి. వేణ్ ఇంటి వెనుక మరియు శ్రీ నరసింహారెడ్డి గారి ఇంటి సమీపమున సిమెంట్ రోడ్ పైన ఒక పక్కా దేశీయకట్టడ ఇల్లు నెం: 4-1-188 గల్లా, లైటు డైనేజీలతో 150 చ. గజముల వైశాల్యము కలిగియున్న దానిని 27-3-1966 ఆదివారం ఉ: 10-0 గం: తుదివేలం వేయబడును. రిజిస్ట్రేషన్ సమయంలో పూర్తి పాండిత్యం చేయబడును.

కమల్ & కంపెనీ, ఆక్షనీర్స్

28-2-540, హరిబౌలి, హైదరాబాద్.

(B.A.P.)

ఉద్యోగుల డిమాండ్లకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమ్మతి

ఉగాది కానుకగా నేడే కరువు భత్యం హెచ్చిస్తూ ప్రకటన

అదనపు వ్యయము ఐదుకోట్లకుపైగా ఉంటుందని అంచనా

హైదరాబాద్, మార్చి 21

రేపు ఉగాదిపండుగ- ఈ పండుగ కానుకగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తమ సిబ్బందికి కరువుభత్యాన్ని పెంచుతూ నేడే ప్రకటన చేయబోతున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది రాష్ట్రార్థికమంత్రి శ్రీ చెన్నారెడ్డి ప్రభుత్వోద్యోగుల కరువుభత్యాన్ని హెచ్చిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు నేడు శాసనసభలో ప్రకటిస్తారు.

నేడు జరిగే కరువుభత్యం పెంపుదల ప్రకటనవల్ల రాష్ట్ర ప్రభుత్వానికి అదనముగా 6 కోట్ల రూపాయలు వ్యయం ఉండకపోయినా 5 కోట్లకు పైగానయినా ఉంటుందని అంచనా వేస్తున్నారు.

ఎన్-టి-ఓల డిమాండ్ల దృష్ట్యాను, మార్చి 28 న రాష్ట్రవ్యాప్తముగా ఉద్యోగులు పనిమానివేతదినం జరుపదలచిన దృష్ట్యానూ ఈ సాయంత్రం రాష్ట్రమంత్రివర్గం ప్రత్యేక సమావేశంజరిపి కరువుభత్యం పెంపుదలను గురించి పరిశీలించింది- ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహించారు- ఎన్- జి- ఓలు, టీచర్లు మున్నగువారు ప్రతిపాదించిన డిమాండ్లను ఆమోదించడానికే ప్రభుత్వం నేడు తమ మూడుగంటల చర్చలలో నిర్ణయించింది సమస్యను ఇన్ని దృక్కోణాలనుండి పరిశీలించిన పిమ్మట ఉద్యోగుల డిమాండ్లనుఆమోదించాలని మంత్రివర్గం తేల్చింది-

....

ఉత్తర అట్లాంటికు కూటమి కొనసాగింపు

అమెరికా విదేశాంగ మంత్రి డీన్‌రస్కు స్పష్టీకరణ

వాషింగ్‌టన్, మార్చి 21

ఉత్తర అట్లాంటిక్ కూటమి యథాతథంగా ఉండవలసిందేనని అమెరికా అధ్యక్షులు డీన్‌రస్కు స్పష్టపరచారు.

పశ్చిమ యూరపుకు రష్యా ప్రమాదము పూర్తిగా తొలగలేదని కూడా డీన్‌రస్కు అన్నారు.

ఉత్తర అట్లాంటిక్ కూటమివ్యవస్థలో మార్పులు తేవాలన్న ఫ్రాన్సు అధ్యక్షులు డీగాల్ సూచనను 14 సభ్య దేశాలు వ్యతిరేకించాయని రస్కు చెప్పారు.

ఫ్రాన్సుకాను తమకు అప్పగించనిదే అమెరికాతో రాయబారాలు సాగించదలచలేదని కమ్యూనిస్టు చైనా స్పష్టపరచినట్లు కూడా డీన్ రస్కు చెప్పారు.

చైనా కోరికను కాదు అంగీకరించమని, ఇలాగే హనోయ్ కాల్పుల విరమణను కూడా కామంగీకరించమని, దక్షిణ వియత్నాం విముక్తి సంఘటనను కాము గుర్తించామని అమెరికా విదేశాంగ మంత్రి తెల్పారు.

.....

కొత్తగూడెంలో పాలిటెక్నిక్ కాలేజి

ప్రస్తుత మైనింగు సంస్థను మార్చడానికి నిర్ణయం

కొత్తగూడెం, మార్చి 21

కొత్తగూడెం మైనింగ్ సంస్థను వచ్చే విద్యా సంవత్సరం నుండి పాలిటెక్నిక్ కాలేజీగా మార్చబోతున్నట్లు విద్యా మంత్రి శ్రీ ఎ-జలరామిరెడ్డి గతరాత్రి ఇక్కడ వెల్లడించారు.

శ్రీ జలరామిరెడ్డి నిన్న మైనింగ్ సంస్థకు విచ్చేశారు- పాలిటెక్నిక్ కాలేజీగా మార్చిన పిమ్మట ఈ సంస్థలో ఎలక్ట్రికల్, మెకానికల్ కోర్సులకు 40 కొద్దిన విద్యార్థుల్ని చేర్చుకోడం జరుగుతుందన్నారు-

ఈ మైనింగ్ సంస్థలో మూడేళ్ళ డిప్లొమా కోర్సు చదివినవారికి ఉద్యోగాలు దొరకడం దుర్లభమౌతున్నందున ఆ సంస్థను పాలిటెక్నిక్‌గా మార్చాలని స్థానిక కాంగ్రెసు వారులు, పంచాయతి అధికారులు ప్రభుత్వాన్ని అభ్యర్థించి ఉన్నారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి ఎన్నికను సవాలుచేస్తూ సుప్రీంకోర్టుకు అపీలు

హైకోర్టుచే అనుమతి నిరాకరణ

హైదరాబాద్, మార్చి 21

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఎన్నికను సవాలుచేస్తూ ఒక ఓటరు పెట్టుకున్న ఎన్నికదరఖాస్తును విచారించి ఎన్నికలట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పును ధృవపరుస్తూ హైకోర్టుచేసిన నిర్ణయముపై సుప్రీంకోర్టుకు అపీలు చేసుకోడానికి నేడు రాష్ట్ర హైకోర్టు డివిజన్ బెంచి నిరాకరించింది-

డివిజన్ బెంచిలో జస్టిస్ మనోహర్ ప్రసాద్, జస్టిస్ కుమారయ్యఉన్నారు.

సియాల్‌కోట్ విభాగంలోని 3 ప్రాంతాలపై పాకిస్తాను హక్కు

చర్చించడానికి భారత్ సంసిద్ధత

న్యూఢిల్లీ, మార్చి 21

సియాల్‌కోట్-జమ్మూ విభాగంలోని మూడు చిన్న ప్రాంతాలపై తమకు హక్కు వుందని పాకిస్తాన్ వాదిస్తున్న దృష్ట్యా ఆ అంశాన్ని పాక్ ప్రభుత్వంతో చర్చించడానికి భారత ప్రభుత్వము అంగీకరించిందని తెలుస్తున్నది-

పెట్రోబర్ ఘర్షణలకు పూర్వమే ఈ ప్రాంతాలపై పాకిస్తానుకు అధికారం వుందనే అంశాన్ని భారతదేశం అంగీకరించలేదని అధికారిక వర్గాలు వెల్లడయినది-

ఈ ప్రాంతాలను స్వాధీనం చేసుకోవాలని పాకిస్తాన్ గత మూడేళ్ళనుండి ప్రయత్నిస్తున్నది- కాని ఈ ప్రయత్నాన్ని ప్రతిఘటిస్తున్నందువల్ల అక్కడ ఘర్షణలు జరిగేవని ఈ విషయాన్ని సమితి పరిశీలకుల దృష్టికి కూడా తీసుకవచ్చామని అధికార వర్గాలు వివరిస్తున్నాయి-

....

ఏప్రిల్ 2న భారత ప్రధానితో విల్సన్ చర్చలు

లండన్, మార్చి 21

భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఏప్రిల్ 2 న బ్రిటిష్ ప్రధాని విల్సన్‌తో ఇక్కడ చర్చలు జరుపనున్నారు-

శ్రీమతి గాంధి ప్రెసిడెంటు జాన్సన్‌తో చర్చలు జరిపిన తర్వాత తిరుగు ప్రయాణంలో లండన్‌లో ఆగగలరని కామన్ వెల్త్ సంబంధాల అధికారి వెల్లడించారు.

భారత ప్రధాని అమెరికాలో అక్కడ రాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌తో కూడా చర్చలు జరుపనున్నారు- వారు ఆ తర్వాత ఫ్రెంచి ప్రెసిడెంట్ డీగాల్‌తో, రష్యన్ ప్రధాని కోసిగిన్‌తో కూడా సంభాషణలు జరుపుకొనగలని తెలుస్తున్నది.

చక్కెర కంట్రోలును తొలిగించే అంశం పరిశీలన

న్యూఢిల్లీ, మార్చి 21

చక్కెరపై నుండి కంట్రోలు తొలిగించే అంశంపై చివరి నిర్ణయము ఇంకా తీసుకోబడలేదని నేడు రాజ్యసభలో ఆహారమంత్రి శ్రీ సి-సుబ్రహ్మణ్యము వెల్లడించారు.

కాను ఇటీవల ఆర్థికమంత్రి శ్రీ కరిన్ చౌధరితో జరిపిన చర్చల సందర్భంలో చక్కెరపై నుండి కంట్రోలును తొలగించే అంశాన్ని పరిశీలించామని ఆహారమంత్రి తెల్పారు.

కేంద్ర పరిశ్రమలమంత్రి శ్రీ డి- సంజీవయ్య 21వ తేదీన హిందూస్థాన్ మెషీన్ టూల్స్ కర్మాగారాన్ని సందర్శించిన దృశ్యం

పంజాబ్ విభజనకు సిద్ధాంత రీత్యా కేంద్రం సమ్మతి

పార్లమెంటులో శ్రీ నందా వెల్లడి: హర్యానా రాష్ట్రం మాటలేనందుకు ప్రతిపక్షాల వాకౌట్

శ్రీ యజ్ఞదత్త శర్మ దీక్షా విరమణ

న్యూఢిల్లీ, మార్చి 21

భాషా ప్రయుక్తంగా పంజాబ్ రాష్ట్రాన్ని విభజించాలని పంజాబీ సుబా పార్లమెంటరీ కమిటీ కాంచిన సిఫార్సును సిద్ధాంత ప్రాయంగా కేంద్ర ప్రభుత్వం ఆమోదించినట్లు నేడు పార్లమెంటు ఉభయసభల్లోనూ హోంమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా ప్రకటించారు. ఈనిర్ణయం అమలు పరచడానికి తక్షణ చర్యలు గైకొనబడగలవని కూడా ఆయనఅన్నారు.

పార్లమెంటరీ కమిటీసిఫార్సులమేరకు సరిహద్దులను నిపుణుల సహాయముతో నిర్ధారించేందుకు కూడా కేంద్రంఆమోదించినట్లు శ్రీనందా చెప్పారు నేడు కేంద్ర మంత్రివర్గం ప్రత్యేకసమావేశం జరిపి పంజాబీసుబా నిర్మాణానికి ఆమోదము తెలిపింది-

పంజాబీసుబాతో పాటుగా హరియాణా రాష్ట్రం, విశాలహిమాచల ప్రదేశ్ రాష్ట్రం నిర్మించబడేదీలేనిది శ్రీనందా స్పష్టంగా తెలుపనిరాకరించినందుకు నిరసనగా లోకసభలో ప్రతిపక్షాలవారు వాకౌటు జరిపారు. తన ప్రకటనపట్ల వివరణలు కావించే పరిస్థితిలో కాను లేనని ఏమైనా ప్రభుత్వం కానుగాచేసిన ప్రకటనపై ప్రశ్నలువేయడానికి నిబంధనలనుమతించనని శ్రీనందా ప్రకటించారు. హోంమంత్రి దృక్పథాన్ని డిప్యూటీ స్పీకర్ శ్రీ ఎస్. వి. కృష్ణమూర్తిరావు ధృవపరిచారు.

శ్రీనందా ప్రకటనలో హరియానా రాష్ట్రంమాట లేనందుకు 10నిమిషాల పాటు ఉద్రిక్త చర్చలు సాగాయి. శ్రీద్వివేది అందుపై ప్రశ్నలువేశారు. శ్రీనందా స్పష్టమైన జవాబివ్వనందున ప్రజాసోషలిస్టు, సంయుక్త సోషలిస్టు, జనసంఘ, కమ్యూనిస్టు, స్వతంత్ర సభ్యులు వాకౌట్ జరిపారు.

హోంమంత్రి శ్రీనందా ప్రకటనకు ఆశాలీలు, జనసంఘంవారు కూడా హర్షం వెల్లడించారు. సంత్ ఫతేసింగ్ అనుయాయి ఉత్తంసింగ్ యుగ్గన్ చెలిఫోన్‌లో శ్రీనందా ప్రకటనాంశాలను గూర్చి ఫతేసింగ్‌కు తెలియజేసినఅనంతరం ఆ ప్రకటనపట్ల హర్షం వ్యక్తపరిచారు జ్ఞానీగురుముఖసింగ్ ముసాఫర్ (ఎం పి), జ్ఞానీజైల్ సింగ్, బూటాసింగ్ (అకాలీ ఎం-పి) కూడా హోంమంత్రి ప్రకటనను అభినందించారు. వీరు నేడు శ్రీ కాను గారిని శ్రీనందాను కూడా కలిశారు. పంజాబ్‌లో పంజాబీ సుబా ఏర్పడితేకోరికము ముగిసినట్లేనని వీరు హర్షం వెల్లడించారు.

జనసంఘ నాయకుల్ని పంజాబ్ ప్రభుత్వం విడుదలచేసినప్పుడు 88 సంవత్సరాల మాస్టర్ తారాసింగ్‌కు కూడా తక్షణంవిడుదలచేయాల్సిందిగా నేడు సంత్ ఫతేసింగ్‌కోరారు-ఈముదు సలితనంలో రాజకీయాలకైనా పక్షపాతయడక విశ్రాంతిగా ప్రార్థనలతో కాలంగడపాల్సిందిగా ఆయనతారాసింగుకు మాచనచేశారు కూడా-

జనసంఘ అధ్యక్షుడుగా ఎన్నికైన శ్రీబాలరాజ్ మధోక్ ఈవేళ శ్రీనందా ప్రకటనను పార్లమెంటు గ్యాలరీలో కూర్చొనివిని అందలిహామీలపట్లహర్షం తెలిపారు- పంజాబు జాతీయవాదులకు ఇది కొంత విజయమేనన్నారు-

శ్రీ యజ్ఞదత్తశర్మ దీక్షావిరమణ

పంజాబ్ హిమాచల్ ప్రదేశ్ జనసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ యజ్ఞదత్త శర్మ ఈ రాత్రి 9-00 లకు 18 దినాలుగా తాను సాగిస్తున్న ప్రాయోపవేశదీక్షను విరమించారు. తేనె రసమిచ్చిన నారింజరసం ఒక గ్లాసులో శ్రీ శర్మతండ్రి శ్రీ దీవాన్‌చంద్ శర్మకు ఇచ్చారు. పంజాబీసుబానిర్మాణాన్ని సిఫారసుచేస్తూ కాంగ్రెసు కార్యవర్గం తీర్మానించిన నిర్ణయం మార్చి 9న శ్రీ శర్మ ఆమరణ నిరశనదీక్ష ప్రారంభించారు. శ్రీ శర్మకు జారింజరసం ఇవ్వవలసిన్న జనసంఘ ఎం-పి శ్రీ ఎ- బి- వాజపేయీ సమయానికి రేడు లేకపోయారు అక్కడ గుమిగూడి ఉన్న 40 వేలమంది శ్రీ వాజపేయి రాకకయి వేచిఉండలేక శ్రీ దీవాన్‌చంద్ నారింజరసం ఇప్పించారు.

ఇండియా పాకిస్థాన్లకు ఆయుధాల అమ్మకానికి తిరిగి బ్రిటన్ సమ్మతి

లండన్, మార్చి 21

ఇండియా పాకిస్థాన్లకు ఆయుధాల సప్లయి లైసెన్సుల్ని మంజూరు చేయడానికి బ్రిటిష్ ప్రభుత్వం నేడుసమ్మతిని ప్రకటించింది.

ఇండియా పాకిస్థాన్ల మధ్య సంఘర్షణ జరిగినప్పుడు ఉభయదేశాలకూ బ్రిటన్ నుండి ఆయుధాల ఎగుమతి లైసెన్సులను మంజూరీ ఇవ్వడాన్ని బ్రిటిష్ ప్రభుత్వం నిలిపివేసిన విషయం ఎల్లా తెలిసినదే.

బ్రిటిష్ ప్రభుత్వం నేడు నమ్మదించినమేరకు బ్రిటన్ నుండి ఇండియా, పాకిస్థాన్లకు ఆయుధాల అమ్మకం జరుగుతుంది.

నేడీవిషయం కామన్వెల్తు సంబంధాల కార్యాలయం నుండి ప్రకటన రూపంలో విడుదలచేయబడింది.

.....

మహారాష్ట్రకు రూ 53 లక్షల మిగులు బడ్జెటు

బొంబాయి, మార్చి 21

మహారాష్ట్ర శాసనసభలో నేడు 1966-67 బడ్జెటును ఆర్థికమంత్రి శ్రీ యస్-కె- పాటిల్ ప్రవేశపెట్టారు. ఈ బడ్జెటులో రూ. 53 లక్షల మిగులును ఆర్థికమంత్రి ప్రతిపాదించారు పన్నులను విధించలేదు-

ఆశియా ఉమ్మడి రక్షణ ఒప్పందం ప్రతిపాదన ఇండియాకులేదని శ్రీ స్వర్ణసింగ్ వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 21

ఆశియా మొత్తానికి ఒక ఉమ్మడి రక్షణ పథకాన్ని ఏర్పాటుచేసే అంశాన్ని భారత దేశం ఆలోచించడంలేదని నేడు లోకసభలో విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ స్వర్ణసింగ్ వెల్లడించారు.

ఏలాంటి ఉమ్మడి రక్షణ ఒప్పందం వల్లనయినా సభ్యులయినదేశాలసార్వభౌమికత దెబ్బతినే ప్రమాదముందని; భారతదేశం తనసర్వసత్తాక ప్రతిపత్తిని కాపాడుకోదలుచుకొన్నదని ఆయన తెల్పారు.

అణ్వస్త్రరహిత మండలం ఏర్పాటుకు భారతదేశం సుముఖంగావున్నా ప్రస్తుతం చైనా అణ్వస్త్రాలముప్పు పొంచిఉండుకొంటున్నందువల్ల ఆ విషయంలో అభివృద్ధి కనపడలేదని శ్రీ స్వర్ణసింగ్ అన్నారు.

ఈ బడ్జెటులోలాంటి రాష్ట్ర ప్రభుత్వానికి రెవిన్యూ ఆదాయం మొత్తం రూ. 268 60 కోట్లు, రెవిన్యూ ఖర్చు మొత్తం రూ. 268 07 కోట్లు వున్నట్టు అంచనా వేశారు.

ఆర్థికమంత్రి కొత్తగా ఎలాంటి పన్నులను విధించలేదు-

ఒరిస్సాలోని కొన్ని ప్రాంతాలలో ఉచితంగా ధాన్యం పథకం

శాసన సభలో

ముఖ్యమంత్రి ప్రకటన

భువనేశ్వర్, మార్చి 21

ఒరిస్సా రాష్ట్రములో తీవ్రమైన ఆహారధాన్యాలకొరతకు గురైనప్రాంతాలలోఉచితముగాధాన్యాన్నిపంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని నేడుశాసనసభలోఒరిస్సాముఖ్యమంత్రి శ్రీ సదాశివత్రిపాఠి ప్రకటించారు-

ఆ ప్రాంతాలలో అవసరమున్న వ్యక్తులకు ధాన్యసహాయం చేయాలని ఇంతకుపూర్వం రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది

కటక ప్రాంతాలలో పెంటపే సహాయ కార్యక్రమాలను ప్రారంభించాలని ప్రతిపక్ష సభ్యులు కోరిన తర్వాత ముఖ్యమంత్రి అంగీకరించి పై ప్రకటన చేశారు

సైనిక జైలుకు డా॥ సుబ్రహ్మణ్యియా పభృతుల తరలింపు

క్రొత్తమంత్రివర్గ నిర్మాణానికి లెఫ్ట్‌నెంట్ జనరల్ సుహార్తో మంతనాలు

జకార్తా, మార్చి 21

ఇండోనేషియాలో మరొక మాజీ మంత్రిని అరెస్టుచేసినట్లు తెలియవస్తున్నది. పాత మంత్రివర్గములో వార్తాప్రసారశాఖ మంత్రిగా పనిచేసిన ఎయిర్ వైస్-మార్షల్ సురయాదియామ అరెస్టుచేశారు.

మాజీవిదేశాంగమంత్రిదాణుమలాండిడెమో, మరి ఐదుగురు మాజీ మంత్రులను నిన్నసైనిక జైలులో నిర్బంధించారు.లోగడ జాతుల్ ఇస్లాం తిరుగుబాటుదారులను ఇదేజైలులో నిర్బంధించారు.

లెఫ్టినెంట్ జనరల్ సుహార్తో మంత్రివర్గ నిర్మాణానికి ప్రయత్నాలు చేస్తున్నారు. వీరి మంత్రివర్గములో 25-30 మంది సభ్యులుంటారని భావించబడుతున్నది. జగ్ జకార్తా మాజీ సుల్తానును, సుబాంద్రియోస్థానంలో ప్రథమ డెప్యూటీప్రధానిగా నియమించటం ఇప్పటికే ఇతర వర్గాలకు సంతృప్తి కలిగించింది.

కాని సుకర్నో అధికారం తొలగించబడలేదని వారిని తొలగించే ప్రయత్నాలుకూడా సాగటంలేదని, ఇట్టి ప్రయత్నమే జరిగితే దేశం రెండుగా విభజించబడుతుందని అధికార వర్గాల వారు భయపడుతున్నట్లు తెలియవచ్చింది-

---

మిజోకొండల జిల్లాలో ప్రశాంత స్థితి

షిల్లాంగ్, మార్చి 21

అస్సాం మిజోకొండల జిల్లాలో పరిస్థితిలో పూర్తిగా అదుపులోనికి వచ్చింది.

సాధ్యమైనంత తక్కువవ్యవధిలోనే జిల్లా అంతటాగల సరిహద్దు గస్తీ కేంద్రాలు తిరిగి నెలకొల్పబడ్డాయని అధికార ప్రతినిధి తెలిపారు. మిజోకొండల జిల్లా జనాభా కు, తూర్పు పాకిస్తాన్ కుమధ్య కీలక ప్రాంతములో ఉంది. ఈనెలలో అల్లర్లకు భయపడి ఇల్లూ వాకిలీ వదలిపోయిన వందలకొద్దీ స్వస్థలాలకు చేరుకుంటున్నట్లు అధికార ప్రతినిధి తెలిపారు.

జాతీయ చైనాకు ప్రెసిడెంట్‌గా జనరల్ చాంగ్

నాల్గోసారిగా ఎన్నిక

తైపే, మార్చి 21

జాతీయ చైనీస్ రిపబ్లిక్‌కు అధ్యక్షుడుగానాల్గోసారిగా నేడు 79 సం.ల వృద్ధుడు జనరల్ చాంగు కైషేక్ అత్యధిక మెజారిటీతో ఎన్నుకోబడ్డాడు.

జాతీయ చైనాలో పాలక వర్గానికి చెందిన కొమింటాంగ్ పార్టీ అభ్యర్థిగా జనరల్ చాంగ్ కైషేక్ మరోఆరేళ్ళపాటు ప్రెసిడెంటుగా వుంటాడు. మైనార్టీ సంఖ్యలోవున్న రెండు ప్రతిపక్ష పార్టీలు తమ అభ్యర్థులను నిలబెట్టలేదు.

1,274 మంది ఏయిర్ ఇండియా ఉద్యోగులకు నోటీసులు

బొంబాయి, మార్చి 21

ఏయిర్ ఇండియాకు చెందిన 1,274 మంది ఉద్యోగులకు రేపటి నుండి ఉద్యోగాలలోకి రానక్కరలేదని ఏయిర్ ఇండియా మ్యానేజిమెంటు నేడు నోటీసులు జారీచేసిందని వేటరాత్రి ఈ సంస్థ ఉపాధ్యక్షుడు జనరల్ మ్యానేజర్ శ్రీ బి.ఆర్. పటేల్ ప్రకటించారు.

ఏయిర్ ఇండియాకు చెందిన వారి గేట్లకు గత మూడు రోజుల నుండి సమ్మె చేస్తున్నందు వల్ల ఈ సంస్థను క్రమముగా మూసివేయాలనే నిర్ణయాన్ని కాను కేంద్రరవాణా-పౌర విమానయాన మంత్రి శ్రీ యస్. నంజీవరెడ్డితో సంప్రదించిన మీదట తీసుకొన్నట్టు శ్రీపాటిల్ వెల్లడించారు.

సాధ్యమైనంతవరకు కానువనివున్న పక్షంలో అవసరమైనంతమందిని ఉద్యోగాలలో వుంచగలనని అవసరము లేని పక్షంలో వారిని పనిలోనికి రావద్దని చెప్పకతప్పదని ఆయన అన్నారు.

మున్నూరుకాపు (కాపు) విద్యార్థి వసతి గృహమునకు

శ్రీ నీలకంఠం నరసింలు

శ్రీ కొంకా అంజయ్య

గార్లచే గవర్నమెంటు బాలికల ఉన్నత పాఠశాల కాచిగూడ, స్టేషన్‌రోడ్ (ప్రభాత్‌టాకీస్ సమీపము) హైదరాబాద్ (ఆం. ప్ర) వద్ద

23-3-1966 సంవత్సరాది రోజున

ఉ॥ 9-30 గంటలకు

శంకుస్థాపన మహోత్సవము జరుగును

శ్రీ తోట రామస్వామి

సహకారశాఖ మంత్రి ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ వారు అభినందించుటకుగాను దయతో అంగీకరించినారు

మున్నూరుకాపు (కాపు) విద్యార్థి వసతి గృహము ట్రస్టీలు వారి కమ్యూనిటీ సభ్యులందరు హాజరు కావలసినదిగా కోరుచున్నారు.

టెలిఫోన్ బిల్లుల బాయల కీఘ్రి వసూళ్లు

కమ్యూనికేషనుల మంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా వివరణ

న్యూఢిల్లీ, మార్చి 21

టెలిఫోన్ వాడకమున్నందుకు చెల్లించవలసిన పొమ్ము చెల్లింపక టెలిఫోన్ వాడకం చార్జీలకు అనియమం జ్ఞాపకం చేసూ రిజిస్ట్రర్డు నోటీసులువంపే పాత పద్ధతిని వ్యవస్థ చెప్పడం జరిగిందనీ, ఇది మూలముగా 15 రోజుల గడువులోగా టెలిఫోను బిల్లులు చెల్లించేవారి సంఖ్య 46 శాతంనుండి 76 శాతానికి పెరిగిందనీ పార్లమెంటరీ వ్యవహారాలు కమ్యూనికేషనులశాఖ మంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా మొన్న ఇక్కడ జరిగిన తూర్పు రాష్ట్రాల పార్లమెంటు సభ్యుల ఇష్టాగోష్ఠిసంప్రదింపులసంఘం సమావేశంలో తెలిపినారు.

టెలిఫోన్ బిల్లులు చెల్లించని వారికి రిజిస్టర్డు పోస్టులో నోటీసులు పంపే పాతపద్ధతిని గత ఆగస్టులో వ్యవస్థ చెప్పారు

బకాయిల విషయం టెలిఫోన్ ద్వారా గుర్తు చేసిన తర్వాత మరికొంత మంది సొమ్ము చెల్లించడం జరిగిందట,

ఈ కొత్త పద్ధతి అమలు పరచడము మూలముగా 1966 ఫిబ్రవరి నెలలో రూ. 95 లక్షల మేరకు బకాయిలు వసూలు అయ్యాయి.

ఈ సమావేశం పారంభంలో అనేకమంది సభ్యులు, టెలిఫోను బిల్లులు బకాయిలు రూ. 45 కోట్ల మేరకు ఉన్నందుకు తీవ్ర ఆందోళన వెలిబుచ్చారు కుటిల్లుబకాయిల సొమ్ము గడువులోగా చెల్లించకపోతే టెలిఫోన్ సౌకర్యం రద్దు చేస్తామని తెలియచేయడం మూలముగా బకాయిలలో 90 శాతం వెంటనే వసూలయిందనీ ప్రభుత్వశాఖలపద్దనుంచి కూడా శీఘ్రంగా బకాయిలు వసూలు చెయ్యడం జరుగుతున్నదని కేంద్రమంత్రి శ్రీసిన్హా ఈ సమావేశంలో తెలియ జేశారు.

రణధీర్‌సింగ్ స్మృతిగా డిగ్రీ కళాశాల

చండీగఢ్, మార్చి 21

భారత స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న విప్లవ వీరుడు, ప్రముఖ సంస్కర్త, పరోపకారియైన అయిన కాయీ రణధీర్ సింగ్ స్మృతి చిహ్నముగా, లూధియానా జిల్లాలో ని అయన జన్మస్థలి వరంగాల్ లో డిగ్రీ కళాశాలను నెలకొల్పటానికి సన్నాహాలు పూర్తయ్యాయి ఈ కళాశాలకుగాను భూమిని పేర్కొంచటముగూడా జరిగిందని, భవన నిర్మాణ కార్యక్రమాలకు శంకుస్థాపన చేయటానికి వర్గీధాని శ్రీమతి ఇందిరాగాంధీని ఆహ్వానించామని కళాశాల కార్యక్రమ మేనేజింగ్ కమిటీవారు యు.పి.ఎస్. విలేఖరికి తెలియచేశారు.

(యు. పి. ఎస్)

....

మంథెన జాలికోన్నత పాఠశాల వార్షికోత్సవం

(గోలకొండ పత్రిక విలేఖరి)

మంథెన, మార్చి 21

స్థానిక జాలికోన్నత పాఠశాల యొక్క వార్షికోత్సవము ఈనెల 16, 18 తేదీలలో వైభవోపేతముగా జరుపబడింది. ఈ సందర్భాన వివిధ క్రీడా పోటీలు, సాహితీ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహింపబడినాయి. విద్యార్థులచే తయారు చేయబడిన వివిధ వస్తువుల ప్రదర్శనకూడా ఏర్పరిచారు.

అనుమతి ప్రధాన సమావేశానికి శ్రీ పి. కిషన్ రావు. పంచాయతీసమితి అధ్యక్షులు అధ్యక్షత వహించారు.

శ్రీ విశ్వనాథరావుగారి వర్గీధానోపాధ్యాయులు ముఖ్య అతిథిగా సభలో పాల్గొన్న శ్రీ వడ్డు రామకృష్ణయ్యగారికి ఇతర ప్రముఖులకు స్వాగతము చెప్పారు,

శ్రీమతి ఎం. ప్రేమలతాదేవి పాఠశాల నివేదిక చదివారు.

శ్రీరామకృష్ణయ్య బహుమతి ప్రదానము చేశారు వారు తమ ప్రసంగములో విద్యార్థులు ప్రేమ, సేవా భావాలను అలవరచుకోవాలని తెలుపుతూ, భాషితరవు మాతలుగా వారు సామాజిక అనర్థాలైన వరకట్న దురాచారము, అవిద్య మున్నగు వానిని నిర్మూలించడములో ప్రముఖ పాత్ర వహించి, సమాజములో విప్లవాన్ని తెవాలని ఉద్బోధించారు.

విద్యతో పాటు వికసానికిగల ప్రాముఖ్యతను శ్రీ పి కిషన్ రావు గారు తమ ప్రసంగములో వివరిస్తూ పాఠశాలకై మాతా భవనాన్ని నిర్మించే పథకము కార్యరూపము ధరించేదుకై తమందరి సహకారముతో శక్తివంతమవ లెనుడా ప్రయత్నిస్తామని హామీ నిచ్చారు.

శ్రీ యుతులు అనధాని, జి శ్రీరాములు లక్ష్మీనారాయణగారల కూడా పలు వేళముల ప్రసంగించారు.

శ్రీ విశ్వనాథరావుగారి వందన సమర్పణము తోకరు. జాతీయగీతాలాపనతో సమావేశము ముగిసింది.

జాతీయ విజ్ఞానసంస్థ

ఫాల్గున కృష్ణ అమావాస్య ఉ 10-16 ఉత్తరాషాఢ రా 8 58 వర 12-5 మొ: 1.52 వరకు

భారతీయ నూతన సత్సంగాది-విక్రమ్

(శాలివాహనశకము: 1-1-1888)

22-3-1966 మంగళవారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

22 మార్చి 1966 మంగళవారం

మన రాష్ట్రంలో వ్యవసాయాభివృద్ధి

—(o)—

మొన్న హైదరాబాదులో భారత్ కృషిక్ సమాజ్ ఆంధ్రప్రదేశ్ శాఖ వార్షిక సమావేశానికి ప్రారంభోత్సవము గావించుచు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి మన రాష్ట్రంలో వ్యవసాయాభివృద్ధికొరకు తీసుకొనదలచిన కొన్ని ముఖ్యమైన చర్యలను గురించి వివరించినారు. భారత్ కృషిక్ సమాజ్ ఆంధ్రప్రదేశ్ శాఖ వార్షిక సమావేశపు ప్రారంభోత్సవములో మాట్లాడుచు ముఖ్యమంత్రి వెల్లడించిన విషయాలను గమనించినప్పుడు మన రాష్ట్రములో వ్యవసాయాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వము అత్యధికమైన ప్రాధాన్యము నీయదలచినట్లు స్పష్టము కాగలదు మన రాష్ట్రము "ధాన్యాగారము" గా పేరు గడించినప్పటికిని వ్యావసాయిక ఉత్పత్తుల దృష్ట్యా పరిశీలించినప్పుడు వ్యవసాయాభివృద్ధిలో మిగతా రాష్ట్రాలకంటె చాలా వెనుకబడి యున్నదని తెలియగలదు. ఇటీవల ప్రకటితమైన కొన్ని అంకెల ప్రకారము దక్షిణ భారత దేశములో సగటున యెక్కువ బియ్యము పండుచున్న రాష్ట్రము కేరళ. సగటున తక్కువ బియ్యము పండుచున్న రాష్ట్రము ఆంధ్ర ప్రదేశ్. ఇది కొందరికి ఆశ్చర్యకరముగా కనిపించినప్పటికిని వాస్తవిక పరిస్థితినే సూచించుచున్నది.

మన రాష్ట్రములో వ్యవసాయానికి అనువైన భూమి నీటి వనరులు పుష్కలముగా ఉన్నప్పటికిని అవి సరిగా ఉపయోగించబడడము లేదన్న మాట. ఉన్న వనరులను, వసతులను అన్నిటి నీ సమర్థవంతముగా, విస్తృత ప్రాతిపదికమీద ఉపయోగించుకొని ఆధునిక పద్ధతులలో సేద్యము జరుపలేకపోవుచున్నందుచేతనే మన రాష్ట్రములో సగటు ఉత్పత్తి కేళంకంటె గూడ తక్కువగా నున్నది. ఈ పరిస్థితిలో, మన రాష్ట్రములో వ్యవసాయాభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వము ప్రత్యేకమైన ప్రాధాన్యము వహించడము యెంతో సమంజసముగా నున్నది. గ్రామసేవకుని స్థాయి నుండి కలెక్టరు స్థాయివరకు మొత్తము జిల్లా పరిపాలనా యంత్రాంగము వ్యవసాయోన్ముఖము చేయబడగలదని మొన్న హైదరాబాదులో జరిగిన భారత్ కృషిక్ సమాజ్ సమావేశములో ముఖ్యమంత్రి ప్రకటించినారు. మొత్తము జిల్లా పరిపాలనా యంత్రాంగాన్ని వ్యవసాయ ఉత్పత్తుల అభివృద్ధికొరకు ఉద్యమింపచేయుటకు అభినందించవలసిన విషయమే.

అయితే కేవలము పరిపాలనా యంత్రాంగము కదలి

ఫాల్గున కృష్ణ అమావాస్య ఉ 10-16 ఉత్తరాషాఢ రా 8 58 వర 12-5 మొ: 1.52 వరకు

భారతీయ నూతన సత్సంగాది-విక్రమ్

(శాలివాహనశకము: 1-1-1888)

22-3-1966 మంగళవారము

నంతమాత్రాన ప్రయోజనము లేదు; యీ విషయము యింతకుముందు జరిగిన ప్రయోగాలలో గూడ విశదమైనది. వ్యవసాయ ఉత్పత్తులపెంపుదలకు అన్నిటికంటె ముఖ్యమైనది భూమి; నీటి వనరులు కల్పించి – చిన్న తరహా నీటి వనరులు గూడ ప్రయోజకరమైనవే– యెంతయెక్కువ భూమిని వీలయితే అంత యెక్కువ భూమిని సేద్యములోనికి తీసుకరావడము చాల ముఖ్యము. ఎరువులు, మేలి రకపు విత్తనాలు, ఆధునిక వ్యవసాయ పరికరాల నిరఫరా సంతృప్తికరము జరుగడము లేదు; యీ విషయాన్ని ప్రభుత్వము గుర్తించవలసియున్నది. రైతుకు ప్రోత్సాహకరమైన, గిట్టుబాటయిన ధరముట్టవలెనను అంశాన్ని కేంద్ర ప్రభుత్వము గూడ గుర్తించినదని ముఖ్యమంత్రి అన్నారు; యిది సంతోషకరము. భారత్ కృషిక్ సమాజ్ ప్రతినిధులు వ్యవసాయ సమస్యలను తమ దృష్టికి తెచ్చినచో వాటిని పరిష్కరించగలమని, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి వ్యవసాయముమీదనే ఆధారపడియున్నదని ముఖ్యమంత్రి వివరించినారు భారత్ కృషిక్ సమాజ్ సభ్యులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని మన రాష్ట్రములోని వ్యవసాయికసమస్యల పరిష్కారానికి ప్రయత్నించడము చాల అవసరము.

ఎయిర్ ఇండియా సంస్థచే లేఖ ప్రకటన

నాలిగేటర్ల సమ్మె వివాదం పరిణామం

బొంబాయి, మార్చి 21

గత మూడు రోజులుగా సమ్మె చేస్తున్న ఎయిర్ ఇండియా సంస్థ నాలిగేటర్లు సమ్మెను విరమించకపోతే లే-అప్ ప్రకటించక తప్పదని సంస్థ వైస్ చైయిర్మన్ శ్రీ బి. ఆర్. పటేల్ ప్రకటించారు.

కేంద్ర విమానయాన మంత్రితో సంప్రదింపులకు శ్రీ పటేల్ ఢిల్లీ వెళ్ళారు.

ఎయిర్ ఇండియా పౌర విమానయాన సంస్థలో 7,000 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఈ సంస్థకు ఏడు బోయింగ్ విమానాలుఉన్నాయి వీటిలో ఒకటి ఢిల్లీ లో నూ, ఆరు బొంబాయిలోనూ ఉన్నాయి.

జాతీయ పారితోషిక ఇబ్బందుల అవార్డుకు మార్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరవలసినదిగా తాము ఎయిర్ ఇండియా పాలక వర్గానికి విజ్ఞప్తి చేసినట్లు ఉద్యోగుల సంఘ ప్రతినిధులు చెప్పారు.

....

నూలు యంత్రాల కర్మాగారం విస్తరణ

బ్రిటిష్ నిపుణుల సహాయం

లండన్, మార్చి 21

పౌ 10,00,000 ఖర్చుతో జరుగనున్న తానా (బొంబాయి) లోని వేస్టల్ యెంబ్రాయిడరీ మాన్యుఫాక్చరర్స్ లిమిటెడ్ విస్తరణలో అత్యాధునిక విస్టోన్-ప్లాట్ నూలుయంత్రాల కర్మాగారం ఇంజనీర్లు శ్రీ ఇ.ఎస్ బాట్‌లీ డి. కెర్ పాల్గొనవలసి వస్తుందని అన్నారు.

మెకానికల్ ఇంజనీర్ శ్రీ ఇ ఎఫ్- బాట్‌లీ కార్యాలయ సాంకేతిక నిపుణుడు శ్రీ కెర్ పాల్గొన్నారు. ఎయిర్ బ్రిటిష్, ఈస్ట్ ఉపాధ్యక్షుడు శ్రీ ఎ. పి. హెచ్. ఈస్ట్ గ్రూప్ కంపెనీలలో ఒకటయిన వోర్డు అండ్ బుల్లో లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ డి. డబ్లు. కెట్ ఇటీవల బొంబాయి ఢిల్లీలకు వెళ్ళి వచ్చారు.

ఇండియాలో జరుగుతున్న అభివృద్ధి కృషిని శ్రీ కెట్ పరిశీలించి పరిశ్రమ ఇండియాలో దొరికే సరంజామాతోనే యింత యెక్కువ యంత్రాలను తయారు చేయడమనవసరమన్నారు యంత్రపరికరాలను తయారు చేయడములో అదిలో కొన్ని అవరోధాలు రావచ్చు, అనతి కాలములోనే వాటన్నిటిని పరిష్కరించగలుగుతామని శ్రీ కెట్ వివరించినారు.

1967 అక్టోబరు లోపుగానే మునిసిపల్ ఎన్నికలు

మునిసిపల్ బడ్జెట్ డిమాండును ప్రతిపాదిస్తూ మంత్రి శ్రీ చెంచురామానాయుడు ప్రకటన

హైదరాబాద్, మార్చి 21

అత్యవసర పరిస్థితులవల్ల మునిసిపలు కమిటీల ఎన్నికలు వాయిదా వేయబడినవని మునిసిపలు పరిపాలన డిమాండ్లను ప్రతిపాదిస్తూ, మునిసిపలు శాఖ మంత్రి శ్రీ చెంచురామనాయుడు శాసనసభలో వివరించారు. చట్టము ప్రకారము ఇవి 1967వ సంవత్సరము అక్టోబరు 1వ తేదీకగాని, అంతన్నము దుగానీ వాటికి ఎన్నికలు జరుపుతామని మంత్రి చెప్పారు.

1936-67వ సంవత్సరములో అభివృద్ధికాని ప్రాంతాల అభివృద్ధికొరకు హైదరాబాదు మునిసిపలు కార్పొరేషనుకు పది లక్షల రూపాయల గ్రాంటు ఇవ్వ నిశ్చయించామన్నారు.

నగరములోని రోడ్లు వెడల్పు చేయుటకు పది లక్షలూ, రాకపోకల సౌకర్యాల ఏర్పాట్ల అభివృద్ధికి ఏడువేల రూపాయలూ కార్పొరేషనుకు ఇవ్వనిశ్చయించినట్లుకూడా శ్రీ చెంచురామానాయుడు చెప్పి ఉంచారు.

మునిసిపలు పరిపాలనకు రూ. 68,40,000, ఆటవీశాఖకు రూ. 2,44,84 500 బడ్జెటు డిమాండ్లను మంత్రి శ్రీ చెంచురామానాయుడు నేడు శాసనసభలో ప్రతిపాదించారు

1925వ సంవత్సరము ఏప్రిల్ 1వ తేదీనుండి కార్పొరేషన్ ఆస్తిపై సుంకము వసూలు అవివేశారనీ, యీ సష్టానికి తగినంత ప్రభుత్వము కార్పొరేషనుకు గ్రాంటును ఇస్తున్నదనీ మంత్రి చెప్పారు.

అన్ని మునిసిపాలిటీలూ, వెలకు రు. 250. అతకు తక్కువ వేతనము పొందుతున్న మునిసిపలు ఉద్యోగులకు పేకమిటీ సూచించిన వేతన స్కేళ్ళు ఇవ్వాలని అన్ని మునిసిపాలిటీలకు ప్రభుత్వం సూచించినదని చెప్పారు ఇందుకయ్యే అదనపు ఖర్చును మునిసిపాలిటీలు భరించలేవు కనుక ప్రభుత్వమే భరించి నిశ్చయించినదన్నారు

హనాన్గ్ బోర్డు వ్యవహారాలను వివరిస్తూ మంత్రి బోర్డు 2,768 ఇండ్లు వివిధ స్కీముల కింద నిర్మించ సాగిందనీ, వీటిలో 2,122 పూర్తయినాయనీ 816 నిర్మాణంలో ఉన్నాయనీ శ్రీ చెంచురామానాయుడు అన్నారు.

గృహనిర్మాణానికి ఇప్పటివరకూ హౌసింగ్ బోర్డు మొత్తం రూపాయలు 2,68 08,287 ప్రభుత్వం నుండి తీసుకొన్నదన్నారు

బోర్డు యొక్క ఈ సంవత్సరపు నిర్మాణ పథకాన్ని మంత్రి వివరించారు.

సంజీవరెడ్డినగరులో 18 యం-ఐ-టి ఇండ్లు, 46 యల్-ఐ-టి ఇండ్లు, అంబర్ పేటలో 26 యం-ఐ-టి ఇండ్లు 79 యల్-ఐ-టి ఇండ్లు సంజీవరెడ్డి నగరులో వంద తక్కువ ఖర్చుతో పూర్తయ్యే ఇండ్లు నిర్మించబడుతాయన్నారు.

ఈ ప్రతిపాదనలపై చర్చ జరిగిన సందర్భంలో మునిసిపాలిటీల ఆదాయము అభివృద్ధి చేయాలనీ, ముఖ్యనగరాల అభివృద్ధికి శ్రద్ధ తీసికోవాలని సభ్యులు సూచించారు.

నేల్సు టాక్సులోనూ, ఆస్తి విలువమీద సర్చార్జీ మునిసిపాలిటీలకు ఇవ్వాలని చర్చను ప్రారంభించిన శ్రీ సత్యేశ్వరరావు సూచించారు. త్వరగతిని పెరుగుతున్న హైదరాబాదు, విశాఖపట్నం, విజయవాడవంటి నగరాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధతీసికోవాలన్నారు.

విద్యుత్సరఫరానూ నీటిసరఫరానూ, నీటి బస్ సర్వీసునూ హైదరాబాదు నగర కార్పొరేషనుకు అప్పగించాలని శ్రీ రామదేవు సూచించారు.

నల్లమల అడవులలో ఆదివాసులకు పనకానికి ప్రభుత్వం పూనుకోవాలని శ్రీ ఇ బలరామిరెడ్డి సూచించారు.

మునిసిపల్ ప్రాంతాలలో సత్వరం ఎన్నికలు జరపాలని శ్రీ సి. డి. నాయుడు, శ్రీ ఎ రామచంద్రారెడ్డి సూచించారు-

మునిసిపలు ఎన్నికలు జరగలు ఎన్నికల తర్వాత జరపాలని శ్రీ జి. సి- కొండయ్య అన్నారు-

హైదరాబాదు నగర అభివృద్ధికి శతవర్ష ప్రణాళికను రూపొందించాలని శ్రీ పి. వి. నరసింహారావు గోపాలకృష్ణయ్య సూచించారు-

మునిసిపలు ఎన్నికలు జరపాలని చెబుతూ ఎన్నికల ఏర్పాట్లు జరుగుతుండగా పాకిస్తాన్ దురాక్రమణ ప్రారంభము కావడముతో వాటిని వాయిదా వేయవలసి వచ్చిందని, చర్చకు సమాధానం చెబుతూ మునిసిపలు మంత్రి శ్రీ చెంచురామానాయుడు అన్నారు- త్వరలో ఎన్నికలు జరుపుతామని మంత్రి హామీ ఇచ్చారు.

మునిసిపలు ఉద్యోగులకు పెన్షన్ చెల్లించే విషయాన్ని ప్రభుత్వము పరిశీలిస్తున్నదన్నారు-

ప్రతిపాదించబడిన కోతతీర్మానాలన్నీ వీగిపోగా, ప్రతిపాదన అంగీకరించబడింది-

ఇండియాకు 25 వేల పౌన్లు విరాళం

లండన్, మార్చి 21

భారత దేశము ఎదుర్కొంటున్న ఆహార సమస్యా పరిష్కారానికి వరల్డు కౌన్సిల్ ఆఫ్ చర్చెస్ విరాళముగా ఇవ్వనున్న పౌ 10 లక్షలలో భాగంగా పౌండు 25 వేలు క్రిస్టియను ఎయిడ్ అనే సంక్షేమ సంఘం ఇప్పటికే ఇండియాకు పంపినది.

నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా 10 లక్షల మందికి ఆహారం సమకూర్చి చేస్తున్నది. ఈ సహాయ కార్యక్రమానికి విరాళంగా క్రిస్టియన్ ఎయిడ్ ఇవ్వనున్న మొత్తంలో యీ పౌ 25 వేలు కార్యక్రమ సహాయము లిటన్ అంతటా విరాళంగా యీ మొత్తాన్ని సంతరించినారు ఇంకా ఇంకా చిరాలాలువస్తువని ప్రస్తుతమోరక్షిష్ట పరిస్థితి చక్కపడిన తరువాతదీర్ఘకాలిక వ్యవసాయాభివృద్ధి ప్రణాళికలకు ఈ డబ్బును ఉపయోగిస్తారు.

ఇండియా సహాయానికి పౌ 10 లక్షలు విరాళంగా సంతరించే కృషి వర్గాల కౌన్సిల్ ఆఫ్ చర్చెస్ కిందటి నెలలో ప్రారంభించిన సంగతి తెలిసినదే.

ముదాసుకు కాంగ్రెసేతర మంత్రి వర్గం

అవకాశముందని సోషలిస్టు నాయకుల అభిప్రాయం

మద్రాసు. మార్చి 21: (యు పి ఎస్)

1967ఎన్నికలనంతరం మద్రాసుకు కాంగ్రెసేతర ప్రభుత్వము ఏర్పడేవ కాశాలున్నాయని సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ కె. ఆర్. గణేశం (ఎం.ఎల్.ఎ) వెల్లడించాడు

యు పి యస్. ప్రత్యేక విలేఖరితో ఆయన ప్రసంగిస్తూ, కీలక ఎన్నికల్లో కాంగ్రెసేతర ఓట్లు వివిధ పార్టీలకు చెదరిపోవటంతో, మొత్తము ఓట్లలో కాంగ్రెసుకు అల్పాంశమే లభించినా, ఎక్కువస్థానాలు లభించాయని మంత్రి వర్గాన్నేర్పరచటానికి అవకాశంచిక్కిందని తెలిపారు అయితే 1967 ఎన్నికలకుగాను, ప్రతిపక్షాలన్నీ ఎన్నికల పొత్తులో కాంగ్రెసేతర ఓట్లు వృథాపోకుండా పుచేయడుకు తగు కార్యక్రమాన్ని రూపొందించు తున్నాయని కాంగ్రెసుకు తీవ్రమైన ఓటమితప్పదని ఆయన వివరించాడు,

డి యం కె లీగ్, స్వతంత్రులన్నీ కలి ఒప్పందం ట్ల హస్తం వెలిబుచ్చుతూ, సంయుక్త సోషలిస్టులు తమకు అధిక ప్రాధాన్యంగల 20 నియోజక వర్గాల్లో మాత్రమే నిలబడదలచారని. దేశంలోని ఆహార పరిస్థితి ధరలపెరుగుదల అధికమౌతున్న జీవనవ్యయము ప్రధాన సమస్యలు దారితీయుతున్నాయని తోడు దేశంలో ఏమూలచూచినా అల్లర్లు, ఆందోళనలు కాల్పులు అరాజక వాతావరణాన్నే సృష్టించాయని ఫలితంగా రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ తలెత్తగలదనే నమ్మకము పోయిందని ఆయన తెలియచేశాడు,

....

వరంగల్‌లో పరిశ్రమల ఏర్పాటు

కేంద్ర మంత్రి శ్రీ సంజీవయ్యకు శీహయ గీవాచారి ప్రభృతుల విన్నపం

హైదరాబాద్, మార్చి 21

తెలంగాణ ప్రాంతీయ సమాధ్యక్షులు శ్రీ హయగ్రీవాచారి, శ్రీమతి రాజారావు, శాసన సభ్యులు శ్రీ నాగభూషణరావు నిన్న కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ డి సంజీవయ్యను కలుసుకొని వరంగల్ పట్టణంలో పరిశ్రమలను ఏర్పాటుచేయుటకుగల అవకాశాలపై చర్చలు జరిపారు.

భూవసతి నీరు, విద్యుచ్ఛక్తి సమకూర్చి చేయగలిగితే వరంగల్ పట్టణములో ఒకటి-రెండు పరిశ్రమలను ఏర్పాటు చేయుటకు వీలుంటుందని శ్రీ సంజీవయ్య చెప్పినట్లు తెలియవస్తున్నది.

నిజామాబాదు, కడప, ఒడిశా, కొత్తగూడెంలలో కొన్ని పరిశ్రమలను ఏర్పాటుచేయుటకు కూడ మంత్రి ఆలోచించారు కాని ఈ పరిశ్రమల ఏర్పాటును అవసరమైన ప్రాథమిక అభివృద్ధి ఏర్పాట్లను రాష్ట్ర ప్రభుత్వం ముందు చేయవలసియుంటుందని ఒక పరతు విధించారు.

గ్రంథాలయ సర్టిఫికెట్ కోర్సు

విజయవాడ, మార్చి 21

ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘ కార్యదర్శి శ్రీ పాతూరి బాగభూషణముగారిట్లు వాస్తున్నారు:

ప్రభుత్వానుమతితో ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సర్టిఫికెటు కోర్సు దరఖాస్తు ఫారముల నిమిత్తం పలువురు మాకు వ్రాయుచున్నారు ఇవి ఇంకా అమ్మకాలేదు దీని నియమావళి గ్రంథాలయాల డైరెక్టరుగారి అనుమతి నిమిత్తం పంపివున్నాము. వారి అనుమతి రాగానే వీనిని అచ్చువేసి దరఖాస్తు ఫారములతోకూడి మాకు రూపాయి రుసుముపంపిన వారందరికీ అందజేయగలము.

దరఖాస్తులు పంపవలసిన గడువు. యీ కోర్సును యెప్పుడు ప్రారంభించేదీ ఇంకా నిర్ణయం చేయలేదు. దరఖాస్తు పంపునప్పుడు యివి మాకు చేరవలసిన గడువును కూడ తెలుపగలము. గడువులోపల మాకుచేరిన దరఖాస్తులనుండి కావలసిన అభ్యర్థుల నెన్నుకొని వారికి తెలిపి తరగతులను ప్రారంభింతుము.

కొత్తరకం రంగుల టెలివిజన్ కెమెరా

లండన్, మార్చి 21

పూర్తి ట్రాన్సిస్టర్ రంగుల టెలివిజన్ కెమేరాను బిటన్‌లో ఒకసంస్థ తయారుచేసినది. ప్రతిశంగాతయారు చేసిన గొట్టాలను దీనికి అమర్చినారు. దూరముగా ఉండే గదిలోనుంచి దీని చేత సులభంగా పనిచేయించ వచ్చు.

రంగులతో చిత్రించవలసిన దృశ్యాలను సులభంగా ఈ కెమెరా చిత్రీకరించుటకు ఇందులో వాడుగు గొట్టాలుంటవి మూడుగొట్టాలుండే కెమెరాలతో కంటే సులభంగా దీనితో దృశ్యాలను చిత్రీకరించ వచ్చు

ధ్రువప్రాంతంలో శతి వృద్ధులు

యాకుత్స్క్, మార్చి 21

ప్రఖ్యాతి గాంచిన మకూతియా వేటకాడు తిమోఫీ స్పిర్కోవ్ యీ మధ్యనే శత జన్మదినోత్సవము చేసుకొన్నాడు అతడు సున్నాకంటే 61 డిగ్రీల తక్కువ శీతోష్ణతలో ఉండే ప్రాంతంలో అనే పట్టణంలో జన్మించారు.

యువకుడుగా వున్నప్పటినుండి వేటలో అనేక మార్పులూ వచ్చినప్పటికీ స్పిర్కోవ్ కొద్ది సంవత్సరాల క్రితమే ఖర జంతువుల వేటలో ఆర్డర్ ఆఫ్ లెనిన్ బిరుదును పొందారు ప్రభుత్వం అతనికి చాలా కాలముగా ఫించను ఇస్తున్నది. అయినా అతను ఇప్పటికీ సైబీరియా తైగా ప్రాంతములో వేటాడుతూనే వుంటాడు. గురితప్పడం అంటూ యెన్నడూ లేదు

తివ్రమైన శీతోష్ణ పరిస్థితులు కలిగి అధిక భూభాగం ధ్రువమండలములో వుంటున్న యా కూతియా శతవృద్ధుల విషయములో సోవియట్ దేశములో కృతి యస్థానాన్ని అలంకరిస్తున్నది. ఫగెస్తాన్, ఆర్ బైజాన్ (కాసిస్) ప్రథమ, ద్వితీయ స్థానాల నలంకరిస్తున్నాయి. యాకూతియాలోని ప్రతి 4,000 మందిలో ఒకశతవృద్ధుడున్నవున్నారు.

ఈ శత వృద్ధులు ఆరోగ్యంగా వున్నారు వృద్ధాప్తి వినాకు కొన్ అనే 117 సంవత్సరాల శతవృద్ధు తనజీవిత మంతా ఉత్తర ధ్రువంలోని వాయిమ్యకోన్ అనే ప్రాంతంలోనే గడిపాడు ఇప్పటికీ ఉత్సాహంగావున్నాడు. మంద సంవత్సరాలనాటి విషయాలను గురించి కూడా చెబుతూ వుంటాడు. ప్రగిగారి చరస్తేవ్ అనే 104 సంవత్సరాల వృద్ధు ఇటీవలివరకూ యెలుగుబంట్లను వేటాడుతూ వుండేవాడు.

ఒక అర్థశతాబ్దివరకూ ప్రజలుగా వుండిన అనేక వ్యాధులు యీ నాడు యాకూతియాలో మటుమాయమయాయి శిశు మరణాలసంఖ్య బాగా తగ్గిపోయింది. స్థానిక మరణాల సంఖ్య కూడా తగ్గిపోయింది.

గురవు పాలను పులియబెట్టి తయారు చేసే కౌమిస్‌ను యిక్కడి ప్రజలు తాగుతారు. యాకూతియా శతవృద్ధులు యిప్పటికీ కష్టించి పని చేస్తూ వుంటారు. ఎప్పుడూ కాలమ్ స్వేచ్ఛమైన గాలిలో పరిపేస్తూ వుంటారు- మధ్యపానం చేయరు

— (టాస్)

పంటకుపయోగించే సూనెలు

మహారాష్ట్రంలో రేషనింగ్

నాగపూర్, మార్చి 21

రాష్ట్రంలో వంటకుపయోగించే నూనెల ధరలు నానాటికి పెరిగిపోవటంవలన, రేషనింగ్ పద్ధతి నిరవధికంగా చేయటకు ప్రభుత్వం యోచిస్తున్నది తక్షణమే నాగపూర్, బొంబాయి, పోలాపూర్, పూనా నగరాలలో నూనెల రేషనింగ్ ప్రవేశపెట్టుకోవాలని అధికారులు వెల్లడించారు.

(యు. పి. యస్)

నాల్గవ ప్రపంచికలో సంస్కృతభాషాప్రచారం

న్యూఢిల్లీ, మార్చి 21

నాల్గవ ప్రపంచిక కాలములో సంస్కృత భాషా వ్యాప్తికి కేంద్ర విద్యామంత్రాలయం రు. 2 లక్షలు ప్రతిపాదించింది.

మూడవ ప్రపంచిక కాలములో సంస్కృత భాషా వ్యాప్తికి రు. 75 లక్షలే ప్రతిపాదించినది. నాల్గవ ప్రపంచిక బడ్జెట్‌లలో రు. 2 లక్షల వరకు ఈ పద్దుపై ఖర్చు పెంచబడినది.

దేశములోని అన్ని హైస్కూలు హయ్యర్ సెకండరీ స్కూళ్లలో సంస్కృత బోధనకు కేంద్ర విద్యామంత్రాలయం తగు ఏర్పాట్లను చేయ నిర్ణయించింది. ప్రస్తుతానికి ప్రతిరాష్ట్రములో నాలుగు స్కూళ్ళలో సంస్కృతం బోధించే ఉపాధ్యాయుల నియామకానికి కేంద్ర పాలిత ప్రాంతమయితే రెండు స్కూళ్ళలో సంస్కృతం బోధించే ఉపాధ్యాయుల నియామకానికి కేంద్ర విద్యామంత్రాలయం తగిన సూచనలు సహాయాన్ని ఇవ్వగలదు.

నాల్గవ ప్రపంచికలో ఈ స్కీము విస్తరణకై రు. 5 లక్షలు ప్రతిపాదించబడినది-

---

ఎన్. జి. ఓ. లు, ఉపాధ్యాయుల వేతనాలు పెంపుదల

పేకమిటీ రిపోర్టు అందగానే పరిశీలించగలమని ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, మార్చి 21

ఎన్- జి. ఓ- లు, ఉపాధ్యాయుల వేతనాల పునర్వ్యవస్థీకరణ సమస్యను త్వరలో ప్రభుత్వం పరిశీలిస్తుందని నేడు శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటించారు.

శ్రీ డి శ్రీరామయ్య సంస్కర్త వ్యవధి ప్రశ్నకు సమాధానం చెబుతూ 1966 వ సంవత్సరం జూన్ మాసాంతము రిపోర్టును ప్రభుత్వానికి సమర్పించుమని పేకమిటీ కోరామని, దానికి ఇంతవరకూ సమాధానము రాలేదని ముఖ్యమంత్రి చెప్పారు.

మరొక ప్రశ్నకు సమాధానము చెబుతూ, వేతన వ్యయం, పరిశీలనలు, ఎలవెన్సుల పెంపుదల ప్రభావాలను ఈ కమిటీ పరిశీలిస్తుందన్నారు-

ప్రపంచంలోని ఏకైక "కలప గ్రంథాలయం"

మాస్కోలో, మార్చి 21

మాస్కోలోని రెండంతస్థుల ఒక భవనంలో "కలప గ్రంథాలయము" వున్నది: సరిగ్గా చెప్పాలంటే ప్రపంచపు అన్ని ప్రాంతాలలో దొరికే కలప మ్యూజియం అన్నమాట యిది. కెవిమిర్యజేవ్ వ్యవసాయ విజ్ఞానశాస్త్ర పరివత్తుపు చెందిన యీమ్యూజియంను పోలిండ ప్రపంచంలోమరెక్కడాలేదు.

ప్రఖ్యాత ఆటవీశాస్త్రవేత్త ప్రొఫెసర్ తురీ ఒక శతాబ్దం క్రితం యీ కలప నమూనాల సేకరణను ప్రారంభించారు. ప్రొఫెసర్ తురీస్కీ ప్రపంచపు వివిధ ప్రాంతాలకు వెళ్ళి సేకరించారు. అప్పుడు మొదలుకొని యిప్పటివరకు ఎన్నెన్నో కలప నమూనాలు యీ "కలప గ్రంథాలయానికి" చేర్చబడ్డాయి. దాదాపు ప్రపంచపు అన్ని దేశాలకూ చెందిన 8,000 కలప నమూనాలు ఇ



హైదరాబాద్-ఏ

బుధవారం మార్చి 23

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 వందేమాతరం, 6-40 అం॥వా, 6-45 భక్తిరంజని, 6-55 మాతృముద్దాలు, 7-00 తె॥వా, 7-15 లలిత సంగీతం, 7-30 వాద్య సంగీతం, 7-45 హసన్ మహమూద్: స్వరమండల్. 8-00 అం॥వా. 8-15 ఉగాది పాటలు, 8-30 వాద్యగోష్ఠి 9-00 కవిసమ్మేళనం (విజయవాడనుండి రిలే). 10-00 వ్రసారసమాప్తి, 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడ నుండి రిలే), 1-00 మహిళా సమాజము, 1-30అం॥వా, 1-45హిం॥వా 1-50 తె॥వా, 2-00 హైదరాబాదు ఎవలె, 2-00కన్నడ(లోపలకు, 2 10 ఉ॥వా, 2-30 హసన్ మహమూద్, 2-50 వ్రసారసమాప్తి 3-00 మహాంధ్రో విభవము సంగీత రూపకం రచన: రామమూర్తి 'రేణు' తె॥ వి. ఎస్. శాస్త్రి, 'ఉషశ్రీ' సంగీతము: 'రజని', 4-00 వ్రసార సమాప్తి

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 లలిత సంగీతం: 5-50 వందేమాతరం ప్రవచనం, 6-00 అం॥వా, 6-05 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ), 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 వస్తుతాంశం, 6-30 హ్యాండ్లూమ్ విషయాలు (విజయవాడ నుండి రిలే), 7-00 తె॥వా, 7-15 దీక్ష, 7-25 ముఖ్య ప్రకటనలు, 7-30 ఆంగ్లంలో, 7-45 భారతీయ రాజమానము (ప్రసంగం), 8-00 నాటిక (విజయవాడనుండిరిలే), 8-30 యోజనాబార్ సురక్ష (సంగీతం (హిందీ) 8.45 సుగం సంగీత: దేవర ఆకార్, ఎ.వి. కోమల, 8-50 పార్లమెంటులో నేడు, 8-55 వస్తుతాంశం, 9-00 అం॥వా 9-15 ఉ॥వా, 9-30 రేడియో నాటిక వసంతసేన (విజయవాడనుండిరిలే), 10-30 అం॥వా, 10-35 వ్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

89 42 మీ (3365 కిలోసై)

(హైదరాబాద్ ప్రమే)

ఉ॥ 6.30 హైదరాబాద్ ఎవలె, 7-45 ప్రసార సమాప్తి.

8-00 హైదరాబాద్ ఎవలె, 9-00 వ్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాదువలె, 2-00 వాతావరణ సూచన, 2-01 గానసుధ, 2-30 ప్రసార సమాప్తి, 3-00 హైదరాబాదుఎవలె, 4-00 వ్రసార సమాప్తి.

60 . . మీ (4990 కిలోసై)

సా॥ 5-30 హైదరాబాద్ ఎవలె, 00 తె॥వా 7-15 హైదరాబాదు ఎవలె, 9-15 ఫోక్స్, 9-30 హైదరాబాదు ఎవలె, 10-35 ప్రసార సమాప్తి.

జయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 వందేమాతరం, 6-40 అం॥వా, 6-45 భక్తిరంజని (హైదరాబాదునుండిరిలే) 6-55 నూతనియలు వలె, 7-00 తె॥వా. 7-15 లలిత సంగీతము (హైదరాబాదు నుండి రిలే). 7-30 సంగీత కీర్తన, 7-45 ఉగాది పాటలు, 8 00 అం॥వా, 8-15 హిం॥వా, 8-30 హైదరాబాదువలె, 9-00 ఉగాది కవిసమ్మేళనం అధ్యక్షులు: డా॥ తెలవాడ గోపాలరెడ్డి పాల్గొనువారు:ఆచార్యరాయప్రోలు సుబ్బారావు, విశ్వనాథ సత్యనారాయణ, తి॥ జాను... మధునాపంతుల సత్యనారాయణశాస్త్రి, ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి, డా॥ సి. నారాయణ రెడ్డి, ఆరు.వి.డి కాలగంగాధర తిలక్, కుందుర్తి ఆంజనేయులు, సి.వి.సుబ్బన్న శతావధాని, నాయని కృష్ణకుమారి, 10.00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికులకార్యక్రమం, 1-00 మహిళా సమాజం (హైదరాబాదు నుండి రిలే), 1-30 అం॥వా, 1-40 హిం॥వా, 1-50తె॥వా, 2-00 ఉగాది బొమ్మలాట, 3-00 మహాంధ్ర విభవము (హైదరాబాదు నుండి రిలే. 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు 5-35 లలిత సంగీతం. వేదపఠనం, (హైదరాబాదు నుండి రిలే), 6-00 అం॥వా, 6-05 వాద్యబృంద 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 వస్తుతాంశము, 7-00 తె॥వా, 7-15 దీక్ష (హైదరాబాదు నుండి రిలే), 7-25 విరామ సంగీతము. 7-30 తెలుగు కావ్యాల్లో వసంతఋతువు, ప్రవచనం, 7-45 లలిత సంగీతం. 8-00 ధాన్యకటకం రూపకం, రచన: కందుకూరి రామభద్రరావు. 8-30 ఫిల్మ్ సంగీతము, 8 55 వస్తుతాంశం, 9 00 అం॥వా, 9-15 ఢిల్లీనుండిరిలే, 9-30 ఆగస్టాత్ నాటిక, రచన: విశ్వనాథ సత్యనారాయణ, 10-30 అం॥వా, 10-35 ప్రసార సమాప్తి.

పోలీసులదే విజయం

దొంగ రవాణాదారుని పట్టివేత

హైదరాబాదు, మార్చి 21

నిన్న తొండిగిరి మల్లయ్య, శాంతం వోనుమంతు తొండిగిరి భాగయ్య అనువారిని హైదరాబాదు ఏ.ఎ.డి. ఇన్స్పెక్టరు వేణుగోపాలరావు సోదాచేసి దొంగ రవాణా సరుకుతోసహా అరెస్టు చేసినారు. వీరస్తులు బొగ్గు వాడగా మము తిరుమలాపురంనుండి మీరకుకు పోవుచుండగా పట్టుబడినారు వీరి వద్ద 150 కిలోల బియ్యం పట్టుబడినది.

"ఆత్మగౌరవం" కథకు ప్రథమ బహుమతి

హైదరాబాద్, మార్చి 21

ఉత్తమ చలన చిత్రాలకు రాష్ట్ర ప్రభుత్వము ఇస్తున్న బహుమతుల పథకము ప్రకారము ఈయేడు ఉత్తమ కథా రచనకు ప్రథమ ద్వితీయ బహుమతులనుకూడా నిర్ణయించుటకు ప్రకటించినట్లు తెలుపబడుతున్నది ఈయేడు అన్నపూర్ణా వారి "ఆత్మగౌరవము" కథకు ప్రథమ బహుమతి ఇవ్వబడింది. (సా. వి.)

భూగోళపు ఉపరితలం నిరంతరం మారుతోంది

మాస్కో, మార్చి 21

భూమి మనం అనుకునేటంత ప్రశాంతముగానూ, నిశ్చలముగానూ ఏమీ లేదు. భూగోళపు ఉపరితలం నిరంతర చలనంలోనే వుంది. దానిలో కొన్ని భాగాలు వైకిలేస్తూ మరికొన్ని క్రిందికి దించుకుపోతూనే వుంటాయి ఉదాహరణకు యూరప్ ఖండములో వున్న ఫిన్‌లండ్ ప్రాంతం సాలుకి, సగటున 9-10 మిల్లీ మీటర్ల చొప్పున పైకి లేస్తోంది- దానికి తూర్పు, పశ్చిమ వైపులనున్న ప్రాంతాలు సాలుకి 2-4 మిల్లీమీటర్ల చొప్పున పైకిఎదుగుతున్నాయి

సోవియట్ యూనియన్‌లో ఉక్రెయిన్, దానికి ఆనుకునివున్న ప్రదేశాలు సాలుకి 5-7 మిల్లీ మీటర్ల చొప్పున పైకిలేస్తున్నాయి- ఈశాన్య ప్రాంతము క్రిందికి దించుకుపోతోంది- ఆ విధంగా మాస్కో ప్రాంతం సాలుకి 8 మిల్లీమీటర్ల చొప్పున దించుకుపోతోందని, ఉక్రెయిన్ నగరమైన ఖార్కోవ్ సాలుకి 8 మిల్లీ మీటర్ల చొప్పున పైకిలేస్తోందని ఋజువైంది.

ఈ హెచ్చు, తగ్గులను గురించి తెలుసుకోవడానికి ప్రపంచంలో చాలా దేశాలలో పరిశీలన జరుగుతోంది- పరిశీలనవల్ల మన భూగోళపు ప్రవర్తన గురించి కొత్త విషయాలు బయటపడ్డాయి, ఈ పరిశీలనల ఫలితాలను గురించి, క్రిందటసంవత్సరం ఫిన్‌లండ్ రాజధానియైన హెల్సింకి నగరంలో జరిగిన అంతర్జాతీయగోష్ఠిలో చర్చింపబడింది. యూరప్, అమెరికా, ఆఫ్రికా ఖండాలనుండి వచ్చిన 25 మంది శాస్త్రజ్ఞులు ఆ చర్చలలో పాల్గొన్నారు,

ఆ గోష్ఠిలో, సోవియటు శాస్త్రజ్ఞులు ప్రతిపాదించిన రెండు పథకాలు అందరిచేత ఆమోదింపబడ్డాయి అందులో ఒకటి ఏమిటంటే, భూగోళపు పైపెరడులో ప్రస్తుతవస్తున్న యీ మార్పులను గురించి నివేదికలు పరిశీలించే నిమిత్తం వివిధ ఖండాలలో ప్రత్యేకప్రత్యేక కేంద్రాలను నెలకొల్పడం, సోవియటు దేశము లో అలాంటి కేంద్రాలు క్రిమియాలోను పోవియటు బాల్టిక్ రిపబ్లిక్‌ల లోనూ, ఆర్మీనియా, కామ్‌చట్కా మొదలయిన చోట్లనూ అప్పుడే నెలకొల్పబడ్డాయి,

రెండవప్రతిపాదన, భూమియొక్క పైపెరడులో సంభవించుతున్న యీ మార్పులు ఏయేప్రాంతాలలో, ఎంత వేగంతో జరుగుతున్నాయో తెల్పే భూగోళపటాన్ని తయారు చేయడం. అలా పటం యొక్క ప్రాముఖ్యతను తక్కువ అంచనా వేయకూడదు. భూమియొక్క పైపెరడు ఎలా జీవిస్తుందో అవటం మనకు వివరంగా తెల్పుకుంది అందులో వచ్చే మార్పులకు గల కారణాలేమిటో అర్థము చేసుకోడానికి కూడా అది తోడ్పడుతుంది-

భూగోళపు పైపెరడులో కలుగుతున్న యీ చలనాన్ని గురించి పరిశీలించడంచేత శాస్త్రజ్ఞులకుమాత్రమే ఆసక్తి వాయకమయిన విషయంకాదు. ఆ ఫలితాలు, ఆచరణలో అందరికీ ముఖ్యమయినవే. ఉదాహరణకు ఆలస్యాంతేక పరిశ్రమాణాలను డిజైనుచేసి, నెలకొల్పేవారికి అవి తెలుసుకోడము చాలాఅవసరం. ఒక జలవిద్యుత్ కేంద్రాన్ని నిర్మించడానికి ముందు ఆ ప్రదేశం పైకిలేస్తూందా, క్రిందికి దిగుకుపోతోందా, అయితే యెంత వేగంతో అవి జరుగుతోంది అనే విషయాలను వారు తెలుసుకోవాలి అదేవిధంగా సముద్రతీరాలలో పెద్దపెద్ద భవనాలను నిర్మించడానికి కూడా ఆ సమాచారం చాలా ఉపయోగపడుతుంది. అంతేకాక నీటిపారుదల పథకాల నిర్మాణానికికూడా ఈ సమాచారం ఉపయోగపడుతుంది.

(నావోస్తి వార్తా సంస్థ)

చతుర్థ ప్రణాళికలో మత్స్యపరిశ్రమ

నాగపూర్, మార్చి 21

(యు. పి. యస్-) చతుర్థ పంచవర్ష ప్రణాళికలో వ్యవసాయముతో పాటు మత్స్య పరిశ్రమకు గూడా ప్రాముఖ్యత నివ్వబడుతుందని రాష్ట్ర ప్రభుత్వానికి రెండవ (ఫిషరీస్)మత్స్య శాఖాభివృద్ధి శాఖ అధికారులు వెల్లడించారు.

పేదరరయితులకంటే గూడా ఆర్థిక దుస్థితి ననుభవిస్తున్న పల్లెవారికి తగు ప్రోత్సాహ మివ్వటానికి ప్రభుత్వము సంకల్పించిందని ఇందుకు కావలసిన ఆర్థిక సహాయాన్ని కేంద్రం వాగ్దానం చేసిందని వారు తెలియపరిచారు-

భోపాల్‌లో ట్రాన్స్ ఫార్మర్ కర్మాగారం

భోపాల్, మార్చి 21

(యు పి. యస్) మధ్య ప్రదేశ్ లో పబ్లిక్ రంగంలో ట్రాన్సుఫార్మర్ల కర్మాగారాన్ని నెలకొల్పుటానికి నిర్ణయం జరిగింది-

ఈవిషయములో రాష్ట్ర ప్రభుత్వం శీఘ్రచర్య వహించి, కేంద్రమునుంచి లైసెన్సును పొందిందని, రాజధాని పచ్చజెండా చూపగానే ఈ పథకానికి తుది మెరుగులుదిద్ది నిర్మాణకార్యక్రమాన్ని తయారుచేయటం జరుగుతుందని తెలుస్తున్నది.

కె ఎల్- ఫి. మృతి

న్యూయార్క్, మార్చి 21

భారత మంత్రి మండలి సెక్రెటరియటు ప్రత్యేక కార్యదర్శి కె ఎల్- ఫి గతరాత్రి మరణించారు-

భద్రత దృష్ట్యా సరిహద్దుల్లో జనాభా సాంద్రతను పెంచేయోచన

న్యూఢిల్లీ, మార్చి 21 (యు పి.ఎస్) దేశరక్షణ దృష్ట్యా తగు భద్రతను చేకూర్చటానికిగాను సరిహద్దు ప్రాంతాలలో జనాభాను పెంచటానికి ప్రభుత్వము నిశ్చయించిందని విశ్వసనీయంగా తెలుస్తున్నది. అందువలన ఆయా ప్రాంతాల జనాభాలో భిన్నత్వమనేది ఏర్పడినా, దేశరక్షణే ధ్యేయంగనుక ఏ కష్టాన్ని ప్రజలు అలవర్చుకుంటారని ప్రభుత్వం నమ్ముతున్నది.

సరిహద్దు ప్రాంతాలలో జన సాంద్రత పలుచగా ఉండటంవలన ఆర్థికస్థోమతను పెంచటం కష్టంగా ఉందని, జనాభాను పెంచటంవలన ఇటు ఆర్థికస్థోమత అటు భద్రత చేకూరుతాయని ఎన్నో పరిశీలనలఅనంతరం ప్రభుత్వము ఒక నిర్ణయానికి వచ్చింది.

ఆర్థికస్థోమతను పెంచటానికిముఖ్యముగా వ్యవసాయాన్ని విస్తృతము చేయాలి, పరిశ్రమలిక్కడ పాదుకొల్పాలి ఇందుకుగాను ఆయారంగాల్లో నిపుణులయిన వారిని సరిహద్దు ప్రాంతాల్లో శాశ్వతంగా నివాసాన్ని ఏర్పరచుకోటకోసం నచటను జరుగుతుంది అయితే ఈ విషయంలో నిర్బంధాన్ని ప్రవేశపెట్టాలనే తలంపు ప్రభుత్వానికి లేదు.

సరిహద్దు ప్రాంతాల్ని ఈ విధంగా అభివృద్ధి చేయటంవలన స్థానికప్రజలు తమ సంస్కృతి సాంప్రదాయాలకు భంగం కలుగుతుందేమోనని సందేహించవలసిన అవసరంలేదు. ఆ విషయంలోతగు భద్రత చేకూర్చబడుతుందని ప్రభుత్వం హామీ ఇస్తుంది.

ఈకార్యక్రమాన్ని త్వరలో అమలుజరపటానికి హోం, రక్షణశాఖామంత్రిత్వశాఖలు రెండూ వేగిరపడుతున్నాయి. 1962 లో చైనా దాడులు జరిగినప్పుడు, మంత్రివర్గ మంత్రివర్గం ఇటువంటి ప్రణాళి వేయాలనిచెప్పింది. అప్పటి పంజాబ్ ముఖ్యమంత్రి కీ॥ శ్రీ ప్రతాప్ సింగ్ కైరాన్ ఈ ఉపాయాన్ని కతూపాలాన్ని ప్రకటించి ఉత్సాహంతో ప్రయోగరీత్యా కొన్ని కుటుంబాలను లాహోర్ సీమ, ఇతరసరిహద్దు గ్రామాల్లో శాశ్వతంగా నివసించేందుకుగాను నదుపాయాలు కల్గించి చివరపటం జరిగింది అయితే ఆ ప్రయోగం సమయిందో, వ్యవసాయశాఖవారి ప్రణాళిక ఏమైందో ఇతరులకూ తెలియలేదు అయితే వోళ్ళు, రక్షణ శాఖలు మాత్రం తమ పథకాన్ని కార్యాచరణలో పెట్టాలని తహరపడుతున్నాయి.

ఇండియానుంచి బ్రిటన్‌కు ఎగుమతుల పెరుగుదల

న్యూఢిల్లీ, మార్చి 21

1965లో బ్రిటన్ నుంచి ఇండియాకు రు. 162.1 కోట్లు చేసే సరకులు దిగుమతి కాగా ఇండియానుంచి బ్రిటన్‌కు రు.171.2 కోట్లు చేసే సరకులు ఎగుమతి అయినవి అనగా బ్రిటన్ నుంచి ఇండియాకు వచ్చిన సరకులకంటే ఎక్కువసరుకులు ఇండియా నుంచి బ్రిటన్‌కు ఎగుమతి అయినవి.

1964లో ఇండియానుంచి బ్రిటన్‌కు రు 188 4కోట్లు చేసే సరకులు ఎగుమతిఅయినవి బ్రిటన్ నుంచి ఇండియాకు రు. 17.. కోట్లు చేసేసరుకులు దిగుమతి అయినవి.

1965 లో, ఇండియా నుంచి బ్రిటన్‌కు రు 68.66కోట్లుచేసే లేయాకు ఎగుమతి అయినది- బ్రిటన్ నుంచి ఇండియాకు రు. 58 4 కోట్లు చేసే విద్యుత్ యంత్రాలు కాక ఇతర యంత్రాలు దిగుమతయినవి,రు.18 8కోట్లు చేసే విద్యుత్ యంత్రాలు ఇండియాకు దిగుమతి అయినది.

దేశాన్ని సౌభాగ్యవంతం చేయగల నూనె నిధులు

అహ్మదాబాద్, మార్చి 21

ఇటీవల దక్షిణ గుజరాత్‌లో తైలనిధులు బయటపడుతున్న అన్వేషణ పని ప్రదమవటంతో నూనె, సహజవాయువు సమీపప్రాంతాల కృషికి 2 సంవత్సరాలలోపల చేయవలసి వస్తుందని రాజపీప్లా సమీపములోని కుమ్ బర్ గ్రామంలో త్వరగా మొదటిబావిలో నూనె, సహజవాయువులు బయటపడ్డాయి. కారణముగా దక్షిణగుజరాత్ తైలనిధు లెక్కడ జరుగుతున్న పరిశోధన ఫలించడం ఆలస్యం అవుతున్నది

ఈ నిధులు కేవలం గుజరాత్ నేలలోనే కాక దేశాన్ని పటిని సౌభాగ్యవంతం గావించగలవని ఈ నిధులు వెలువడిన తావులలో పెట్రోలియ రసాయన పరిశ్రమలు అధికమవుతాయి దేశాన్ని పీడిస్తున్న నిరుద్యోగ సమస్యను కొంతవరకూ పరిష్కరించగలవని విశ్వసించవచ్చు. (యు-పి-యస్)

మార్చి 28న సమ్మె చేయుటకు కార్మిక సంఘాల నిర్ణయం

హైదరాబాదు, మార్చి 21

ఇరవై కార్మిక సంఘాల కార్యవర్గ సభ్యులు శ్రీ యస్ సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన సమావేశమైనారు.ఈ సమావేశంలో సుమారు. 200 మంది పాల్గొన్నారు.

మార్చి 28వ తేదీన "లోకల్ దినముగా పరిగణించి సమ్మె చేయుటకు వీరు నిశ్చయించారు.

శాస్త్రీయ పద్ధతులపై దెల్లించే లోపును సరిమాణాన్ని నియమించాలనీ కరువుభత్యం కనీసం ఇరవై రూపాయలయినా పెంచాలనీ, వేతనాలను పెంచాలనీ కార్మికులు కోరుతున్నారు.

సరాళ వ్యాధులకు భారతీయ ఓషధి

మాస్కో, మార్చి 21

(టాస్) అఖిల యూనియన్ ఓషధ విజ్ఞానశాస్త్ర సంస్థకు చెందిన టాస్ కమిషన్ ప్రయోగశాలలో ప్రపంచపు వివిధ దేశాల నుండి తెచ్చిన ఓషధులను గురించి పరిశోధనలు జరపడం వనీ, ఆ మొక్కలను స్థానిక వాతావరణ లో పెరిగేటట్లు చేయడంవనీ విస్తృతంగా కొనసాగుతున్నది అగ్గారియన్ రిపబ్లిక్‌కు చెందిన కబూలిక్ పట్టణము ఆ ప్రయోగశాలలో వున్నది. ఆ ఫిలా నుండి తీసుకొనివచ్చిన ఒక మొక్కలోహృదయర కణాలాంబ్యులను నయంచేయగలగుణాలు వున్నట్టు కనుగొనబడింది ఈ ప్రయోగశాలకు నిధి సంబంధించిన సిబ్బంది భారత దేశం నుండి తీసుకొనివచ్చిన అంజన్ (పులిచిత)అనే మొక్కనుపెంచడం ప్రారంభించారు. సరాల వ్యాధుల చికిత్సకు ఈ ఓషధి ఉపయోగపడుతుంది.

అమెరికా బ్రిటన్ నుండి సైనికసామగ్రి సరఫరా

ఉభయ దేశాలు నిషేధాన్ని ఎత్తివేశాయని లోకసభలో వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 21

భారతదేశానికి సైనిక అవసరాలకు వలసిన ఇనుప సామగ్రిని రవాణాచేయడంలోఉంచిన నిషేధాన్ని బ్రిటన్ ప్రభుత్వము ఎత్తివేయవలసినదని రక్షణ ఉత్పత్తిశాఖ స్టేట్ మంత్రి ఎ-ఎం థామస్ నేడు లోకసభలో ధృవపరచారు.

యునైటెడ్ స్టేట్స్ ప్రభుత్వంగూడా సగదుద్ధతి పైసగాని లేక ఇతర పద్ధతులపైగాని సైనికలోహా సామగ్రిని సరఫరాచేయటకు తన సుసిద్ధతను వెల్లడి చేసింది.

భారతదేశానికి సైనికసామగ్రి సరఫరాపై పాశ్చాత్య రాజ్యాలు ఉంచిన నిషేధాన్నిఎలగించాయో?అని మధు లిమాయె ఎరో 28మంది వేసిన ప్రశ్నలకు సమాధానమిస్తూ శ్రీ థామస్ పై సమాధానాన్ని అందిచ్చారు.

అమెరికాలో అధిక మవుతున్న నేరాలు

వాషింగ్టన్, మార్చి 21

(టాస్) అధ్యక్షుడు జాన్సన్ అమెరికాలో మితిమీరుతున్న నేరాలు, శాంతి భద్రతల పరిరక్షణగురించి అమెరికా కాంగ్రెసుకు ఒక లేఖవ్రాసారు.

అమెరికాలో మితిమీరుతున్న నేరాల సంఖ్య ప్రతి అమెరికన్‌కు ఆందోళన కలుగజేస్తున్నదని ఆ లేఖలో ఉన్నది. 1964లో కంటే 1965లో నేరాల సంఖ్య ఐదు శాతం పెరిగింది ప్రతి 28 నిమిషాలకూ ఒక మానభంగం చొప్పున ప్రతి 5 నిమిషాలకూ ఒక దోపిడీ చొప్పున, ప్రతి ఎనిమిదిగంటలకి ఒక కారు దొంగతనం చొప్పున, ప్రతి 28 నిమిషాలకూ ఒక బందిపోటు చొప్పున నేరాలు జరుగుతున్నాయి. ఈ నేరాల మూలముగా అమెరికాప్రజలు 27.0 కోట్ల డాలర్ల నష్టం కలుగుతున్నదని ఆ లేఖలో ఉన్నది.

ఈ విధంగా నేరాలు అధికంగావడం మూలముగా ప్రజలు రాత్రుళ్ళు ఒళ్ళను డి బయటికి వెళ్ళడంలేదు. పగలు పార్కులకు పోవడములేదు అమెరికాలో జరుగుతున్న నేరాల విషయంలో గమనించవలసిన విషయం ఏమిటంటే ఆత్మీయ సమ్మిళితమైన గుడ్డా దళాల చేత అణచబడుతున్నాయి ఈ గుడ్డా వ్యాయ వ్యవస్థ దెబ్బతిని పోతున్నది

అమెరికాలో పతుసుందులరహస్య వ్యాపార ప్రయోజకర స్థాయినందు కొన్నది గత సంవత్సరం అధికారులు 1962 లో వచ్చే 62 శాతం యెక్కువగా దొంగ వ్యాపారము మత్తుమందు అను పట్టుకొన్నారు.

పశ్చిమ ఉగాండా భూకంపంలో 100 మంది మృతి

కంపాలా, మార్చి 21

పశ్చిమఉగాండాలో వచ్చిన భూకంపమువల్ల వందమంది మరణించినట్లు తెలియవచ్చింది. భవనాలు కూడా కూలిపోయినట్లు వార్తలందాయి.

ఘనా సరిహద్దులవైపు గినీ సైన్యాల మోహరింపు

డాకర్, మార్చి 21

గినీసైన్యాలు ఐవరీకోస్టు సరిహద్దువైపు మోహరిస్తున్నాయని అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తున్నది. భారీ యుద్ధసామగ్రిని గినీ సైన్యం తీసుకొని వెళ్ళుతున్నది. గినీ ప్రధాని ప్రక్షుభైన ఘనా అధ్యక్షుడు న్క్రుమాను తొలగించి అధికారంలో నిలబెట్టడానికి దీక్షబూనింది. ....

12 మంది అతివాద కమ్యూనిస్టుల విడుదల

మద్రాసు, మార్చి 21

కడలూరు జైలులో భారత రక్షణ నిబంధనల క్రింద ఉంచబడిన అతివాద కమ్యూనిస్టులు 12 నుండిని మద్రాసు ప్రభుత్వము విడుదల చేసింది.

6వ సంయుక్త వారం



జీవితగాథచిత్రం
ఆడుకున్న గౌరమ్మ
బాలరామయ్యదాసు
విజయవాహినీ పిక్చర్స్
తూటుకుంటు సుబ్బారావు తుమ్మలపల్లి రామలింగేశ్వరరావు
కమల్ హైదరాబాద్ రాజేశ్వర్ సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30

అంజలి
జనరల్ బజార్, సికింద్రాబాద్
ఫోన్: 74815
ప్రతిరోజు ఉ॥ 10-30 గం॥
వద్దాశ్రీ పిక్చర్స్:
"సిరిసంపదలు"
(తెలుగు)
తా॥ వాగేశ్వరరావు, సావిత్రి, గిరిజ
రేట్లు: 50 పై. రు. 1/-, రు. 1-40 మరియు 1-80.

6వ సంయుక్త వారం
కావ్యమైన పాటలతో నిండిన అత్యంత అనుమానాస్పదగాథా చిత్రం
దర్శకత్వం:
ఏ రాత్ ఫిర్ న ఆయేగి
(వయోజనులకు మాత్రమే)

తా॥ పృథ్వీరాజ్, మర్మిలాటాగూర్, కైలేష్‌కుమార్, ముంతాజ్, మధుమతి, హెలెన్.
దర్శకత్వం: బిజ్ నంగీతం: ఒ.పి.నయ్యర్
జమ్‌ఖుడ్ మహల్
(దిల్‌కండిపన్దు) హైదరాబాద్
ప్యారడైజ్
(దిల్‌కండిపన్దు) సికింద్రాబాద్
ఆటలు: 8-30, 6-30, 9-30
మరియు స్టేట్ హౌరంగాబాద్ వాండేడ్
-జగత్ పిక్చర్స్ రిలీజ్

4వ సంయుక్త వారం



దీపక్-హైదరాబాద్ * అజంతా-సికింద్రాబాద్
ప్రతిరోజు 8 ఆటలు: 2-00, 5-45, 9-80
ముందుగా మీ సీట్లు రిజర్వు చేసుకోండి.
దీపక్ : ఉ॥ 11-00 నుండి మ॥ 1-00 గం. వరకు.
అజంతా : ఆటల సమయములలో మాత్రమే.
మరియు శ్రీ నివాస్ - వరంగల్

విజయవంతమైన 10వ సంయుక్తవారం

పల్లాటి యుద్ధము
రాజునీడు రాఘవేశ్వరరావు
పాలెస్ హైదరాబాద్ * అంబలి సికింద్రాబాద్
ప్రతిరోజూ 8 ఆటలు: 2-15, 6-00, 9-80
-ఉషా రిలీజ్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము చిట్ టెండర్ నోటీస్

దిగువ కట్టడపు పనులుచేయుటకై రిజిస్టరైన కంట్రాక్టర్లు మరియు ప్రసిద్ధిపహించిన సంస్థలవద్దనుండి సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు ప్రతిదానికి నియమితమైన తేదీలో సాయంత్రము 3-00 గంటల వరకు హైదరాబాద్ ప్రధానకార్యస్థానముగాగల మెదక్ సర్కిల్ ఆర్, అండ్ బి. సూపరింటెండింగ్ ఇంజనీర్ గారిచే స్వీకరింపబడును. అదేరోజు సాయంత్రము 3-30 గం॥ లకు టెండర్లు తెరవబడును. టెండర్ల అధికార ప్రతినిధులు హాజరగుటకు అనుమతించబడుదురు.

క్రమ సంఖ్య	పనుల పేర్లు	టెండరు కొరకు అప్లికేషన్ స్వీకరించు తేది	కంట్రాక్టు పద్ధతి	బయానా ధనం మొత్తము	అగ్రిమెంటు కాండు వాయు సమయములో చెల్లించవలసిన (సెక్యూరిటీగా) మొత్తము	పనిపూర్తి చేయు కాలపరిమితి	టెండర్ ప్రతి ములధరఅమ్మకపు పన్నుతో సహా	టెండర్లు స్వీకరించు తేది	టెండర్ల అమ్మకపు తేది
1	2	3	4	5	6	7	8	9	10
1.	యస్. యల్. రిసివల్ మరియు సర్‌పెస్ డెస్సింగ్ మైలు 9, 11, 14 నుంచి 23 మరియు సర్‌పెస్ డెసింగు మైలు 10. 12 మరియు 18 జనగాం సూర్యాపేట వరంగల్ జిల్లా.	7-4-66	L. S.	7,500/-		12 మాసములు	10-20	12-4-66	8-4-66 నుండి 11-4-66

ప్లానులు స్పెసిఫికేషన్‌లతోసహా టెండరు ప్రతములు దిగువ నుతకము చేసిన అధికారి కార్యాలయమునుండి అమ్మకము పన్నుతో సహా ఏదైనా లైబ్రరీలోగాని బ్యాంక్‌లోగాని ఈ దిగువ వద్దులో ఇవ్వబడిన చాలాను దాఖలుచేసి పై వ్రాయబడిన తేదీలో ఆఫీసు పనిచేయు సమయములో ఉదయము 10-30 గం॥ నుండి సాయంత్రము 5-00 గం॥ వరకు పొందవచ్చును.

'U' Remittances - cash remittances & III other remittances. Items adjustable by P. W. D. offices-C-in favour of Executive Engineer R. & B. Warangal.

కె. క్రిష్ణమోహనరావు

సూపరింటెండింగ్ ఇంజనీరు, (ఆర్. అండ్ బి) మెదక్ సర్కిల్ హైదరాబాద్

అమెరికా సహాయానికి భారత ప్రధాని హర్షం

భారత విధానాలను సానుభూతితో అర్థం చేసుకోవాలని అమెరికాకు విజ్ఞప్తి

న్యూయార్క్, మార్చి 21

అమెరికా సహాయానికి స్వాగతము పలుకుతూ ఒకేగమ్యాన్ని భిన్నమార్గాల ద్వారా చేరవచ్చినప్పటికీ అమెరికా సానుభూతితో అర్థం చేసుకోవాలని భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి విజ్ఞప్తి చేశారు.

భారతదేశంలో బిహార్ రాష్ట్రంలోని పలు జిల్లాలకు ప్రకటించిన కొరకు న్యూయార్క్ టైమ్స్ పత్రికలో ప్రతేకాంశపు విధానాన్ని ప్రచురించారు. దాని సుమారు 90 వేల డాలర్లు ప్రకటనదారులు అగ్రు చేసి వుండవచ్చని అంచనా వేయబడుతున్నది.

ఈ ప్రత్యేకాంశపు భారికి భారత ప్రధాని సందేశం పంపుతూ భారత ప్రధాని పై విజ్ఞప్తిని చేశారు.

ఈ ప్రత్యేకాంశపు బంధంలో శ్రీ జి. డి. బిర్లా, అమెరికాలోని పారిశ్రామికవేత్తలు కైజర్, ఫ్రాంక్ ఆంథోనీలు కూడా వ్యాసాలు వ్రాశారు.

ప్రత్యేకాంశపు బంధంలో భారత ప్రభుత్వ విధానాలను వివరించారు.

అమెరికా సహాయం అమూల్యమైనదని భారత ప్రభుత్వం భావిస్తున్నదని భారత ప్రధాని తమ సందేశంలో వివరించారు. అమెరికావలె భారత దేశానికి కూడా పాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, మానవ ఔన్నత్యం యెడల గౌరవమున్నదని వీరు ప్రకటించారు.

భారతదేశం పలు సమస్యలను ఎదుర్కొంటున్నదని వాటి పరిష్కారానికి భారతదేశం అనుసరిస్తున్న విధానాలు భారతదేశం నుండి చూస్తే కనుపించినట్లు వాషింగ్‌టన్ నుండి చూస్తే కనిపించవని ప్రధాని వివరించారు.

భారత-అమెరికా దేశాల పాన్నిహిత్యానికి పలు అంశాలు దారితీశాయని చెబుతూ అమెరికా నిర్మిస్తున్న ఉత్తమ సాంఘిక వ్యవస్థను భారత దేశం ఆసక్తితో చూస్తున్నదని చెప్పారు.

ధనిక, పేదవర్గాలమధ్య అంతరము పెరుగుతున్నదనీ ఈ పెరుగుదలే సమాజంలో సంఘర్షణకూ, ఉద్రిక్తతకూ కారణమన్న సత్యాన్ని అమెరికా వారు గమనించగలరన్ని విశ్వాసాన్ని ప్రధాని ప్రకటించారు.

దారిద్ర్యం నుండి విముక్తి సాధించటానికి భారత దేశం చేస్తున్న కృషికి అమెరికా సహాయము చేస్తున్నందుకు ప్రధాని కృతజ్ఞత ప్రకటించారు.

పత్రికా పరిశ్రమలో గుత్తాధికారం

నిర్ధారణకు కమిషన్‌ను నియమించే ప్రతిపాదన లేదట

న్యూఢిల్లీ, మార్చి 21

వార్తాపత్రికా పరిశ్రమలో గుత్తాధికారాన్నిగురించి విచారించేందుకు కమిషన్‌ను ఏర్పాటుచేసే ప్రతిపాదనలేదని లోకసభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ సమాచార ప్రసారశాఖమంత్రి శ్రీ రాజ్ బహద్దర్ తెలిపారు.

నేటి రాత్రి నేటి రాత్రి

ఫిలిమ్‌ఫేర్ అవార్డుపొందిన

ఉత్తమ నటీమణి : — మీనాకుమారి.

ఉత్తమ సహాయనటి : — పద్మిని.

కల్పనాలోక్ స్:

"కాజల్"

(ఈస్ట్‌మన్ కలర్)

తా: రాజ్‌కుమార్, ధర్మేంద్ర, శైలేష్‌కుమార్, దుర్గాఖోటె, జాగిర్దార్, తివారి ముంతాజ్, హెలెన్ మరియు మహమూద్.

నిర్మాత: సన్నాలాల్ మహేశ్వరి — దర్శకత్వం: రామ్మహేశ్వరి

సంగీతం: రవి — పాటలు: సాహిర్

లిబర్టీ, హైదరాబాద్ — ప్రకాష్ (మంగళ్‌హాట్), హైదరాబాద్

ప్రతిరోజూ 4 ఆటలు: ఉ॥ 11-30, 3-00, 6-15, 9-30

మినర్వా — నిజాంబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 3-00, 6-15, 9-30

కాంప్లిమెంటరీలు పూర్తిగా రద్దుచేయబడినవి.

శుక్రవారం (25-3-66) నుండి:

నటరాజ్ - హైదరాబాద్

—హేమ ఫిలిమ్ ఎగ్జిబ్యూటర్ (తెనుగూరు) ధనలక్ష్మి పిక్చర్స్ వారి రిలీజ

Edited printed and published by N. Narothama Reddy M. A. for the Golkonda publications, Ltd At Golkonda printing press Hyderabad (A.P.)

ఉడజని ఉత్పత్తి, విషయాల పైగోష్ఠి

శ్రీ అలగేశన్

ప్రాంతీయ సమావేశం

తిరువాడూన్, మార్చి 21

ప్రస్తుతం దేశంలో నత్రజని ఎరువుల ఉత్పత్తి, ఇప్పటి అవసరాలలో సాల్గో వంతుకూడా లేదని, పెట్రోలియము రసాయనిక శాఖామంత్రి శ్రీ ఒ.వి. అలగేశన్ ఇక్కడ ప్రకటించారు. విదేశాలనుంచి ఆహారపదార్థాలనుదిగుమతి చేసుకోవటము మానాలంటే దేశములో విటిని ఉత్పత్తి చేసే శక్తి, సామర్థ్యాలనూ, వీటి ఉత్పత్తిని అనేకరెట్లు పెంచటము అవసరమనికూడా ఆయన అన్నారు.

ఉడజని ఉత్పత్తి, వినియోగనిషయాలపై గోష్ఠిని మంత్రి పారంభించారు.

కూడేశము రసాయనిక ఎరువులను అధికముగా తయారు చేయడమే కాకుండా వాటిని తక్కువ ఖరీదుకు ఉత్పత్తి చేయాలనికూడా మంత్రి అన్నారు. ప్రపంచములో భారత దేశపు రైతులు చాలా పేదవారని, అయితే అభివృద్ధి చెందిన దేశాలలోని రైతులగన్న వీరు రసాయనిక ఎరువుల కొరకు రెట్టింపుధరలు చెల్లిస్తున్నారనీ, అది అందరికీ తెలిసిన విషయమేనని ఆయన చెప్పారు.

చతుర్థ పంచవర్ష ప్రణాళికలో రసాయనిక ఎరువుల విషయములో 24 లక్షల టన్నులు లక్ష్యముగా నిర్ణయించారని మంత్రి చెప్పారు. అయితే ప్రస్తుత అవసరాలను తీర్చాలంటే, ఈ లక్ష్యాన్ని కనీసము నూటికి 25 శాతం లన్నా పెంచవలసి ఉన్నది. ఈరోజున నెప్‌టా చాలా లక్ష్యపడుతున్నదనీ, వచ్చే కొన్నేళ్ళ వరకు దీని ఉత్పత్తి అవసరాలకుమించే ఉండగలదని ఆయన అన్నారు.

కిరసనాయలు గురించి చెబుతూ, నత్రజని ఎరువుల విషయములోవలె ఈ విషయములో పరిస్థితి అంతా నిరాశాజనకముగా లేదని మంత్రి అన్నారు. అందుచేత వివిధ రాష్ట్రాలలో చాలా ప్రాంతాలలో కిరసనాయిలు కొరత యేర్పడటము దాన్ని నిర్ణీత ధరకు మించి విక్రయించడము, నిజముగా దురదృష్టకరమైన విషయము

కిరసనాయిలు పంపిణీ సక్రమంగా జరిగేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోగలవన్న ఆశను మంత్రి వ్యక్తపరిచారు. చమురు కంపెనీలు, నాటి పరిమిట్లు రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రప్రభుత్వాలలో సహకరించి వినియోగదారులకు, ముఖ్యముగా మారుమూల ప్రాంతాలలోని ప్రజలకు, కిరసనాయిలు సరిగా సప్లయ్ అయ్యేటట్లు చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రామగుండం ధర్మల్ కేంద్రం, రిపబ్లిక్ పోర్టు కంపెనీ వ్యవహారం

రాష్ట్ర శాసన సభలో ప్రశ్నలు

హైదరాబాద్, మార్చి 21

రాష్ట్ర శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో నేటి ఉదయం ధర్మతేజ అధ్యక్షులు రిపబ్లిక్ పోర్టు కంపెనీ వ్యవహారం రామగుండములో ధర్మల్ విద్యుచ్ఛక్తి కేంద్రాన్ని నిర్మించి అచ్చుటకయి రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డుతో చేసుకున్న ఒప్పందముపై సభ్యులు ప్రశ్నలు వేశారు

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈరెంటికీ గూర్చి రామమంత్రి కొన్ని పేపర్ మిల్లు గూర్చి ఈరెండు 18 నక్షత్ర ప్రశ్నల నాయకులు ఇతరశాసనసభ్యులతో చర్చించారు.

రామగుండంలో ధర్మల్ విద్యుచ్ఛక్తి కేంద్రం ఏర్పాటుగూర్చి ప్రాజెక్టుకు కావలసిన విదేశీమారక ద్రవ్యము రు. 1042.76 లక్షలకై ప్రైవేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియానుండి రు. 610.20 లక్షల మేరకు ఇతర షెడ్యూల్డు బ్యాంకులనుండి గ్యారంటీని రాష్ట్ర రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు ఇవ్వాల్సి ఉన్నది. ఈ గ్యారంటీల వివరములు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపినదని ఇంకా కేంద్ర ప్రభుత్వ ఆమోదానికై ఎదురుచూడట మవుతున్నదని ముఖ్యమంత్రి తెలిపారు.

ముఖ్యమంత్రి ఈసందర్భంగా అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ డాక్టర్ ధర్మతేజ 21-6-65 న చేసిన ప్రతిపాదనలు తుణ్ణంగా పరిశీలింపబడి బోర్డుచే అంగీకరించబడినవన్నారు.

ధర్మతేజ జపాన్ నుండి తీసుకొన్న ప్రాజెక్టుకు గాను ఋణాన్ని పొందుతున్నట్లుల పత్రాలను చూపాల్సి ఉన్నదని ఇంత వరకు రాష్ట్ర ప్రభుత్వం లేక విద్యుచ్ఛక్తి బోర్డు ఈ ఋణంపై ఎట్టి ఖర్చు చేయలేదని దీనికై రూ. 16 కోట్ల ధనం కావాలని ఇందులో దాదాపు రు. 9 కోట్లు విదేశమారక ద్రవ్యమని ముఖ్యమంత్రి మరికొందరు వేసిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు

పరిశ్రమల శాఖ దీనికి ప్రత్యామ్నాయముగా మరేవిధ ఆలోచనైనా ఆలోచించినదా? అన్న ప్రశ్నకు కొత్త గూడెం విద్యుత్ ఉత్పాదన కేంద్రానికి సంబంధించి ప్లానింగ్ మినిస్ట్రీ అనుమతి కొరకు పంపిన నివేదిక కేంద్రంలో 80 మెగావాట్లు ఉత్పత్తి శక్తిగల ఒక యూనిట్టు స్థాపించబడుతుందని అన్నారు ముఖ్యమంత్రి.

రాష్ట్రంలో చక్కెర ఫ్యాక్టరీల ఉత్పత్తి శక్తి

పూర్తిగా వినియోగించ బడుతున్నట్లు శాసన సభలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరణ

హైదరాబాదు, మార్చి 21

ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సోడాతయారీ, గేర్సు, పారిశ్రామిక కంట్రోల్ వాల్వు ఉత్పత్తి చేయుటకు 1964-65వ సంవత్సరంలో పారిశ్రామిక లైసెన్సులు కోరిందని నేడు శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు. సోడాతయారీ, పరిశుద్ధపరుచు అనుమతి లభించినదనీ, గేర్సు ఉత్పత్తి కర్మాగారపు లైసెన్సుకన్నే సమస్యను కేంద్రము పరిశీలిస్తున్నదనీ ముఖ్యమంత్రి చెప్పారు.

1965-66వ సంవత్సరములో, స్కూటర్లు, ఎల్లాయిస్టీల్ కాస్టింగులకు పారిశ్రామిక లైసెన్సులు కోరినట్లు కూడా ముఖ్యమంత్రి చెప్పారు.

సిమెంటు కర్మాగారాలు

ప్రస్తుతం రాష్ట్రంలో ఐదుసిమెంటు కర్మాగారాలు పని చేస్తున్నాయని, 1964-65వ సంవత్సరంలో కొత్త లైసెన్సులు ఇవ్వలేదని ముఖ్యమంత్రి ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ వివరించారు యర్రగుంట్ల, ఆసిఫాబాదు, రాయలచెరువు, విడుగురాళ్ళ కడపలలో సిమెంటు ఫ్యాక్టరీలు ఏర్పరచుటకు ఐదుగురకు అనుమతి ఇచ్చినట్లు మాదా ముఖ్యమంత్రి చెప్పారు.

1962-63వ సంవత్సరంలో 8.32, 286, టన్నులు. 1963-64 లో 9.75.101 టన్నులు, 1964-65లో 9,79,662 టన్నులసిమెంటు రాష్ట్రంలో ఉత్పత్తి అయినట్లు శ్రీ రెడ్డి చెప్పారు.

చక్కెర ఫ్యాక్టరీలు

చిత్తూరు సహకార చక్కెర మిల్లు హారువర్ అల్కహాల్ లైసెన్సుకు 1964-65వ సంవత్సరంలో అప్లికేషన్ పెట్టినట్లు, అది కేంద్ర ప్రభుత్వం పరిశీలనలో ఉన్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు.

రాష్ట్రంలోని చక్కెర ఫ్యాక్టరీలన్నీ కలిపి, ఒక్కరోజులో 20, 150 టన్నులచెరకును గానుగాడగలవని ముఖ్యమంత్రిచెప్పారు. మూలుమిల్లుల ఉత్పత్తి శక్తి 25 442 టన్నులు

సిమెంటు కర్మాగారాల ఉత్పత్తి శక్తి 9,75.101 టన్నులనీ ముఖ్యమంత్రి చెప్పారు.

చక్కెర ఫ్యాక్టరీల ఉత్పత్తి శక్తి అంతా వినియోగించ బడుతున్నదని, మూలుమిల్లులో 8,877టన్నుల నూలు ఉత్పత్తిచేయగల శక్తి మాత్రము వినియోగించడం జరుగలేదనీ శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

సిమెంటు కర్మాగారాలు రెండు లక్షలటన్నుల సిమెంటు ఉత్పత్తి చేయగలశక్తి వినియోగించ బడలేదన్నారు, ఇందుకు సరుకు రవాణాకు తగినంత సంఖ్యలో గూడ్సువాగన్‌లు లభించకపోవటమే కారణమని ముఖ్యమంత్రి వివరించారు-

నిజాంసుగర్ ఫ్యాక్టరీ

నిజాంసుగర్ ఫ్యాక్టరీ వారు 1966-67వ సంవత్సరానికి తెల్లించవలసిన కాంట్రాక్టు అడ్వాన్సు సొమ్మునుఆర్థికఇబ్బందులవల్ల చెల్లించలేకపోయారన్నారు- ఫ్యాక్టరీకి తగినంత ప్రమాణములో అప్పులు లభించలేదన్నారు-

1966-67 పంటకు 1966 ఆగస్టు మాసంనుండి అడ్వాన్సు సొమ్మును చెల్లించారనీ, ఇంతవరకూ 2,821.52 హెక్టార్ల భూమిలోని పంటకు మొత్తము రు. 13.86.884 చెల్లించారనీ, ఈవిధంగా కంపెనీకాంట్రాక్టు అడ్వాన్సు సొమ్మునంతటినీ చెల్లించినదని ముఖ్యమంత్రి చెప్పారు-

---

ఆంధ్రప్రదేశ్ సంక్షేమ నిధి రాఫిల్

బహుమతుల వితరణ

హైదరాబాద్, మార్చి 21

ఆంధ్రప్రదేశ్ సంక్షేమ నిధి రాఫిలులో బహుమతులు పొందినవారికి మొన్న ఇక్కడ హైదరాబాద్ జిల్లా పరిషత్తు ఆవరణలో ఆర్థికమంత్రి డాక్టర్ యమ్. చెన్నారెడ్డి నగదు బహుమతులను అందజేశారు. ఈ రాఫిల్‌లో ప్రథమబహుమతి రూ.20వేలు నిజాంబాద్‌కు చెందిన శ్రీ డి-నాగయ్యకు ద్వితీయ బహుమతి రూ-10 వేలు పొద్దూరు గ్రామానికిచెందిన శ్రీ యస్-వెంటయ్యకు ఇచ్చారు-

ఈసందర్భంలో జిల్లా కలెక్టర్ శ్రీ కె-వాసుదేవరావు సంక్షేమనిధి కార్యక్రమాలను వివరించారు-

డా॥ యమ్-చెన్నారెడ్డి బహుమతులు పంచినతర్వాత అవ్యక్తులను అభినందించి బహుమతి డబ్బును సద్వినియోగం చేసుకోవలసిందని అయన అన్నారుముఖ్యమంత్రి.

వేమనభాషానిలయంలో సారస్వత సమావేశం

హైదరాబాదు, మార్చి 21

శ్రీవేమనాంధ్రభాషానిలయం నాంపల్లిలో జరిగిన సాయంత్రము జరిగిన సారస్వత, సాంస్కృతిక బహిరంగ సభకు శ్రీయుత కప్పగంతుల లక్ష్మణశాస్త్రిగారు అధ్యక్షతవహించారు. వారు తమ ఉపన్యాసములో, కృష్ణదేవరాయ విరచితఆముక్త మాల్యద ఆంధ్ర వాఙ్మయములో పురాణరీతులు గల ఒక విశిష్ట కావ్యమనియు, అదినారికేళ పాకములో వ్రాయబడినదనీ, రసభావపుష్టు. మరియు పద్యములనుబట్టి పండిత, పామరుల ఆదరణ పొందుచున్నదన్నారు అది ప్రాయుటకు శారదమురాయలు పారివాసరమున శ్రీ జాకుళమునందు ఆంధ్రవిష్ణువును దర్శించి వరుండియుండగా ఆయనకలలో గనబడి ఈ గ్రంథము మరచించుటకు ఆదేశించినట్లు పేర్కొన్నారు. వివిధములైన కథలు సందర్భములేకున్నను, చేర్చినారని కొందరు శాంతింతురు కాని వారి కూర్పు సందర్భ సహితమే యని వక్కాణించిరి. తరువాత ప్రభుత్వ శాలికల ఉన్నతపాఠశాల (తెలుగు) నాంపల్లి ఆంధ్రపండితులు శ్రీమాన్ నముదాల శతగోపాచార్యులుగారు ఉపన్యసించుచు, రాయలభావగాంభీర్యమును విమర్శించి వారి రచనలనుండి కొన్ని ఉదాహరణల జూపిరి. వేదాంతాది శాస్త్ర విజ్ఞానములయందు రాయలు అరితేరినవారని తెలుపుచు, అట్టివారికి వేదాంతోపదేశము చేసిన ఆచార్యులను తమ గ్రంథంలో పేర్కొనకుండుటకు కారణములు చూపిరి. రాయలు ఈ వివిధ కథాసంకలనములో రచించిన అముక్త మాల్యదయందు వైష్ణవత్వ సిద్ధి, ఆచార్య స్మరణము, సంస్కార శాలిత్వ ఇత్యాది ఉద్దేశ్యములను చక్కగా సాధించినారని తెలిపిరి. తరువాత సుశీలానికేతన్ కార్యదర్శిని శ్రీమతి హైమవతిగారు, సంగీతశాస్త్రాధ్యక్షులు శ్రీ బండారు విశ్వేశ్వరరావుగారు సుశీలా వాద్యబృందంతో లలితసంగీతమును వినిపించిరి. కార్యదర్శి కొమ్మభట్లరావు సుబ్బారావుగారి వందన సమర్పణతో సభ ముగిసినది.

రాజ్యసభ ఎన్నికలకు 8మంది పోటీ

హైదరాబాదు మార్చి 21

ఆంధ్రప్రదేశ్ శాసన సభ నుండి రాజ్యసభలోని ఆరు స్థానాలకు జరుగనున్న వైద్య పార్టీక ఎన్నికల్లో యెనిమిది మంది అభ్యర్థులు- ఏగురు కాంగ్రెసువారు, ఒక కమ్యూనిస్టు, ఒక అతివాద కమ్యూనిస్టు, ఒక స్వతంత్రుడు- పోటీ చేస్తున్నారు- ప్రస్తుతం ఈ స్థానాల్లో ఐదుగురు కాంగ్రెసు వారు ఒక అతివాద కమ్యూనిస్టు సభ్యులుగా ఉన్నారు-

ఈ రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు మార్చి 28న జరుగుతాయి-

పోటీ చేస్తున్న 8 గురిలో నల్గురు ప్రస్తుత సభ్యులేవారు: కేంద్ర మిన్పింగ్ విమానయాన శాఖామంత్రి శ్రీ యస్-సంజీవరెడ్డి, ఆళ్వరమీఖాన్, కె-పున్నయ్య (కాం); ఎం-బసవపున్నయ్య (అతివాద కమ్యూనిస్టు), శ్రీ టి-నాగిరెడ్డి (అతివాద కమ్యూనిస్టు) నేడు ఉపసంహరించుకున్నారు- మిగిలినవల్లురుఅభ్యర్థులు వీరు: శ్రీ కె.వి-మల్లికార్జునరావు (కాంగ్రెసు), నాగిరెడ్డి (కాం.); శ్రీ ఎం. విభదం (మితవాద కమ్యూనిస్టు ; శ్రీ పి-ఎం-దేశపాండే (స్వతంత్ర).

301 మంది సభ్యులుగల రాజ్యసభలో వివిధపార్టీల ప్రస్తుత బలాబలాలు ఇలా ఉన్నాయి: కాంగ్రెసు 215; మితవాద కమ్యూనిస్టులు 32, అతివాద కమ్యూనిస్టులు 21, స్వతంత్ర పార్టీవారు 16, నేషనల్ డెమోక్రాట్లు 6; ఎస్-ఎస్-పి 1, స్వతంత్ర సభ్యులు 7, మూడు స్థానాలు ఖాళీగా ఉన్నాయి.

జులై 15 వరకు నాగ రాష్ట్రంలో కాల్పుల విరమణ పొడిగింపు

కొహిమా, మార్చి 21

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి వచ్చే ఏప్రిల్ 9,10 తేదీలమధ్య రహస్యంగా ప్రతినిధివర్గానికి ఢిల్లీలో కలుసుకోనున్నారని నేడు అధికారికంగా తెలియవచ్చింది.

గత ఫిబ్రవరిలో జరిగిన ఈ సమావేశం రెండోది కాగలదు.

తలోగా నాగాలాండ్ గవర్నర్ నాగాలాండ్‌లో కాల్పుల విరమణ గడువు ఏప్రిల్ 15 నుండి జులై 15 వరకు పొడిగించారు.

ప్రపంచ వాతావరణ పరిశోధనా దినోత్సవం

మార్చి 23న ప్రత్యేక తపాలా ముద్ర వాడకం

న్యూఢిల్లీ, మార్చి 21

ప్రపంచ వాతావరణ పరిశోధనల దినోత్సవ సందర్భంగా, మార్చి 23 న అన్ని రకాల తపాలు పై లోంబాయి. కలకత్తా, మద్రాసు, పూనా, ఢిల్లీ నగరాల్లోని 8 పోస్టాఫీసులలో ప్రత్యేక ముద్ర వుపయోగిస్తారు. అముద్రపైన "ప్రపంచ వాతావరణ పరిశోధనా దినోత్సవం 1966" అని వుంటుంది.

ఉగాది పండుగకు తపాలా కార్యాలయాలకు సెలవు

ఉగాది పండుగ సందర్భంగా ఈనెల 28వ తేదీ బుధవారం నాడు తపాలా కార్యాలయాలకు సెలవు. అయితే, ఆ రోజున తపాలా కార్యాలయాలలో నిర్ణీత కాలములో తపాలా బిళ్ళలు మొదలయినవి విక్రయించబడుతాయి, పెట్టెగావు మణియార్డర్లు స్వీకరించబడుతాయి. ఆ రోజున ఒకే ఒకసారి తపాలా బట్వాడా చేస్తారు.

సీనియర్ కళాకారులకు కేంద్ర స్కాలర్ షిప్పులు

న్యూఢిల్లీ, మార్చి 21

వివిధ సాంస్కృతికరంగాలలో కృషి చేస్తున్న యువకళా కారులకు ప్రోత్సాహము కల్పించేందుకు కేంద్ర విద్యామంత్రిత్వశాఖ వారు స్కాలర్ షిప్పులు ఇస్తున్నది. ఈ పథకం క్రింద 1965 66 స్కాలర్ షిప్పుల మంజూరు నిమిత్తము 25గురు అభ్యర్థులను ఎన్నిక చేశారు ఈ స్కాలర్ షిప్పుల క్రింద నెలకు రు 25 ల చొప్పున రెండుసంవత్సరాల పాటు ఆర్థికసహాయము అందజేస్తారు కొన్ని ప్రత్యేక సందర్భాలలో ఈ స్కాలర్ షిప్పు కాలపరిమితి పొడిగించే అవకాశంఉన్నది ఇలా స్కాలర్ షిప్పులుసంపాదించినవారిలో క్రింది వారు కూడా ఉన్నారు

శ్రీమతి రుక్మిణీదేవి (కర్ణాటక సంగీతం గాత్రం), శ్రీ పులిపాక పూర్ణచంద్రరావు (కర్ణాటక సంగీతం వయోలిన్), కుమారి కె. శాంత (వీణ), కుమారి కె. వసంతలక్ష్మి (భరత నాట్యం) శ్రీ ఎమ్-పి- రామదేవన్ పిళ్లరోడి, శ్రీ వి గోపాలకృష్ణయ్యర్ వేణు వి- (కథాకళినృత్యం) శ్రీమతి సి-హెచ్-నరోజినీదేవి, శ్రీ గోపాల్ శ్రీధర్ నిత్తే (బాటకం), శ్రీ కౌశిక్ చక్రవర్తి, కుమారి లక్ష్మీదత్ (చిత్రలేఖనం), కుమారి మేఖలాపాల్ కుమారి మూలవిక్ శెనర్జి (రవీంద్రసంగీతం)

నావిగేటర్ల సమ్మెకు ప్రభుత్వం లొంగిరాదు

వదానిని అమెరికాకు కొంపోవడానికి వారు సిద్ధమైనా

శ్రీ సంజీవరెడ్డి నిరాకరణ

న్యూఢిల్లీ, మార్చి21

పరిండియాసంస్థలో ఫ్లయిట్ నావిగేటర్లు సమ్మెకు తలపడినంతమాత్రాన ప్రభుత్వం లొంగిరాదనీ వారు తమ విచారాన్ని వ్యక్తపరిచి ఇకపై సక్రమంగా ప్రవర్తిస్తామని హామీ ఇవ్వాలనీ నేడురాజ్యసభలో ఎయిర్ విమానయానశాఖామంత్రి శ్రీయస్-సంజీవరెడ్డి ప్రకటించారు -

పరిండియా అధికారులు తాత్కాలికంగా సర్వీసులను నిలిపివస్తూ లేఆఫ్ ప్రకటన జారీచేశారు-నావిగేటర్లు చట్టవిరుద్ధంగా సమ్మెకుదిగినందున వారిపై క్రమశిక్షణ చర్య గైకొనబడుతున్నది-

పరిస్థితిని ఎదుర్కొడానికి కేంద్రం దృఢంగా నిలిచినందుకు సభలోహర్షం వెల్లడించబడింది-

ఈవారంలోనే తర్వాత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి అమెరికా ప్రయాణానికిగాను జాము విమానం నడిపించ సిద్ధముగాఉన్నట్లు నావిగేటర్లు తెలిపినప్పటికి శ్రీ సంజీవరెడ్డి నిరాకరించారు-"వారికి ఆ గౌరవము అసలే ఇవ్వదలుచుకోలేదు- సమ్మె చేస్తున్న క్రమశిక్షణ లేనివారు మన గౌరవప్రధానిని మరోదేశానికి విమానములోతీసుకుపోవడానికి అవ్వలేను" అని శ్రీ సంజీవరెడ్డి స్పష్టపరిచారు. పైగా చట్ట విరుద్ధమైన సమ్మెకు సహకరిస్తున్నారు నావిగేటర్లులేకుండా కూడా కొన్నిరూట్లలో విమానాలు నడుపవచ్చు-

విమానయాన సంస్థలు రెండింటా క్రమపద్ధతిలేకత తీవ్రతర మౌతున్నందుకు సభ్యులు విచారం వ్యక్తపరిచారు నావిగేటర్లు లేకుండా నడప వీలున్న రూట్లలో విమానాలు నడుపదలుస్తున్నాం. నావిగేటర్లుగా కొత్తవారికి శిక్షణఇస్తాం. రిజర్వైన సైనికుల్ని నియమిస్తాం అనికూడా శ్రీసంజీవరెడ్డి తెలిపారు.

ఒకప్రశ్నకాయన జవాబిస్తూ నావిగేటర్లు సమ్మెకు తలపడేముందు ప్రభుత్వానికెట్టి నర్మమానమూ అందజేయలేదన్నారు. ఫ్లయిట్ ఇంజనీర్ల వేతనాలు రు 400 పెంచవలసిందనీ తమ జీతాలు పెంచలేదనీ నావిగేటర్లు అంటున్నారు. ప్రభుత్వం పరిశీలనలో ఈ వేతనాల్ని సవరిస్తే ఫ్లయిట్ ఇంజనీర్లు సమ్మె నోటీసు ఇస్తారుఅని అయన ప్రస్తావించారు.

దక్షిణ వియత్నాంకు 'ప్లేగ్' వ్యాధి ముప్పు

సైగాన్, మార్చి 21

దక్షిణ వియత్నాంలో గత జనవరి నుండి భయంకరమైన బుబోనిక్ ప్లేగ్ వ్యాధి క్రమంగా ప్రబలుతున్నది. ఇంతవరకు ఈ వ్యాధిని 46 మంది బలిగాగా మరో 400 మంది రోగపీడితులయ్యారు ఈ ప్రాంతాల్లో 'నల్లని చావు' పేరుతో వాడుకలోవున్న ఈ ప్లేగ్ వ్యాధిని నిరోధించడానికి దక్షిణ వియత్నాం, అమెరికన్ డాక్టర్లు తీవ్రంగా పోరాడుతున్నారు.

ప్రస్తుతం ఈ సంక్రమణ వ్యాధి దక్షిణ వియత్నాం దిగువ ప్రాంతాల్లోకి పాకుతున్నది.

ఈ ప్లేగ్ వ్యాధి ఒకప్పుడు యూరప్, భారతదేశం, దైనాల లోని కోట్లకొలది జనాభాను పొట్టన పెట్టుకొంది. సరిగతినే మార్చే తుంగ్యాధి ప్రమాదం ఎలుకలవల్ల వస్తుంది. దక్షిణ వియత్నాంలో మరుమ్యులకంటే ఎలుకలు నాలుగింతలు ఎక్కువవుతున్నాయి.

ఒక చైనీస్ సైనికుని శరణాగతి

లోకసభలో శ్రీ చవన్ వెల్లడి

హైదరాబాదు, మార్చి 21

గత నవంబర్ 27న టిబెట్ ఎగువ సరిహద్దుభాగంలోని మానా విభాగంలో చైనీస్ పైన్యానికి చెందిన ఒక లాన్స్‌నాయ్‌కర్ ను మన పైనికదళాలు నిర్బంధించినట్లు నేడు లోకసభలో రక్షణమంత్రి శ్రీ వై.బి.చవన్ వెల్లడించారు.

ఆ చైనీస్ సైనికుడి వద్ద రైఫిల్ కొంత మందుగుండు సామగ్రి, మామూలు సైనికుడిదుస్తులు వగైరా వున్నాయని రక్షణమంత్రి తమ విశదపూర్వకమైన సమాధానంలో చెప్పారు

ఈ చైనీస్ సైనికుడు చైనాలోని సైనిక సర్వీసులోని పరిస్థితులు అభ్యర్థనముగా వున్నందున తనకు భారతదేశములో ఆశ్రయము ఇవ్వవలసిందని స్వచ్ఛందముగా కోరినట్లు ఆ అంశాన్ని తాము పరిశీలిస్తున్నట్లు రక్షణమంత్రి అన్నారు.

నేడే సా॥ 6-30 కు

సంగీత కచేరి

శ్రీమతి హీరాబాయ్ బరోడ్కర్

రవీంద్రభారతిలో

టికెట్లద్వారా ప్రవేశం

రు. 2/- రు. 1/-

టికెట్లు ముకరంజాహిరోడ్ లోని

టూరిస్ట్ ఇన్‌ఫర్మేషన్ బ్యూరోలో

ఉ॥ 10-30 నుండి సా॥ 2-0 గం॥ మధ్య లభించును

మరియు రవీంద్రభారతిలో సా॥ 3-0 నుండి 6-30 వరకు

యివ్వబడును

అధ్యక్షత వహించుటకు రాష్ట్ర అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్

శ్రీ వాసుదేవ్ కె. నాయక్

అంగీకరించియున్నారు.

సోవియట్ ఫిలిమ్ ఉత్సవానికై ఎదురుచూడండి.

కమల్ టాకీస్- హైదరాబాద్

ఉగాదికి గొప్ప ఆకర్షణ

రేపే 11-00 గం.కు మార్నింగ్ షోతో

ప్రారంభం

బహుమతులందుకొన్న ప్రసిద్ధ సంస్థ, ఆదర్శ నటనను ఒప్పించే నాయకుడు, మధుర శృంగారం చిలకరించే వాయి? మీరు మెచ్చే సుగీత హావ్యంతో సంగీతంతో సమ్మోహన చెందిన సౌష్ఠవ చిత్రం.

సంగీతం: ఘంటసాల — మాటలు: సముద్రాల

తా॥ ఎన్.టి. రామారావు, బి.సరోజాదేవి, పద్మశ్రీ నాగయ్య, రేలంగి, రమణారెడ్డి, పద్మనాభం, ముక్కామల, గిరిజాంబిక, శారద, ఇ. వి. సరోజ, నిర్మల.

ప్రేక్షకులకు గమనిక

ప్రభాత్ * రాజేశ్వర్

హైదరాబాద్ — నిజాంబాద్

రేపటినుండి 27 తేదీవరకు రోజూ 4 ఆటలు:

ఉ॥ 11-00, 2-30, 6-00, 9-30

సాగర్ - హైదరాబాద్

రోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

మరియు [illegible] రమేష్ [illegible]